ప్రభాత

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

19.6.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 21 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం తప్పదు

- జీ7 సదస్సులో ప్రధాని స్పష్టీకరణ



04

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

- 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్
- విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు

02



## వృథా జలాలను వాడుకోవాల్సిందే



బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు

బీసీ రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో

ఎమ్మెల్సీ కవిత

03



## ఉత్తమ పెట్టుబడులకు

# గమ్యస్థానం

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యం

### గూగుల్ సంస్థలాగే మాదీ ఇన్నోవేటివ్ సర్కారు

**డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే క్షేమంగా ఉన్నట్టే.. ■ సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 18:** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక

మిగతా 2 లో





## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సీఎం
- పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాం
- ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్

02

పోలవరం-బనకచర్ల విషయంలో ఏపీ విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపీలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు.

02

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

హైదరాబాద్ అనుకూలమన్న సీఎం రేవంత్



## రైతు భరోసాపై మాట్లాడే అర్హత లేదు

బీఆర్ఎస్ నాయకులకు మంత్రి తుమ్మల కౌంటర్

02

## కుదరదు



సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వలేను

ఏసీబీకి లేఖ ద్వారా కేటీఆర్ స్పష్టీకరణ



## ఆ కమిటీకి మెంబర్‌ను చేయండి

- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ సూచన

03



## ఇక ఫాస్టాగ్ పాసులు రానున్నాయి

3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన

04

# మావోలకు మరో ఎదురుదెబ్బ

- ఉత్తరాంధ్రలో ఎన్‌కౌంటర్
- రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి
- మృతుల్లో అరుణ, గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు
- రవిపై 25 లక్ష రివార్డు ప్రకటించిన ప్రభుత్వం
- ఎన్‌కౌంటర్‌తో గాజర్ల సొంతూరు వెలిశాలలో విషాదం

మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతిచెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

మిగతా 4 లో





## రైతుల పక్షాన మరో పోరాటం

- కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతల తో కీలక సమావేశం
- రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్న బీఆర్ఎస్
- రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయం

03



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..
2 హైదరాబాద్ గురువారం 19 జూన్ 2025

# ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానం

మొదటి పేజీ తరువాయి

పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం 'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని



పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి ఖట్టర్‌తో కిషన్ రెడ్డి భేటీ

### మెట్రో విస్తరణ తదితర అంశాలపై చర్చ

**న్యూఢిల్లీ, జూన్ 18:** కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో శ్రమ్ శక్తి భవన్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల స్థితి గురించి చర్చించారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అంశంపై చర్చ జరిగింది. మెట్రో ఫేజ్-2 కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ ఇటీవలే అందిందని ఖట్టర్ తెలిపారు. ఈ డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈ డీపీఆర్ రూపొందించి ఉంటారని ఖట్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.

## ఇజ్రాయిల్‌లో జగిత్యాల వాసి మృతి

**జగిత్యాల, జూన్ 18:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాలు మధ్య జరుగుతున్న దాడుల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ యుద్ధం వల్ల జగిత్యాలకు చెందిన రవీందర్ అనే వ్యక్తి మృతి చెందాడు. బతుకుదెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం రవీందర్ ఇజ్రాయెల్‌కు వెళ్లాడు. అయితే యుద్ధం జరుగుతుండగా.. బాంబు శబ్దం వల్ల రవీందర్ గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రవీందర్ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. యుద్ధం కారణంగా విమాన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో రవీందర్ మృతదేహాన్ని ఎలాగైనా స్వదేశానికి రప్పించాలని కుటుంబసభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## హనీమూన్ మర్డర్ కేసులో మరో బిట్ ట్విస్ట్

### సంజయ్ వర్మ అనే వ్యక్తికి సోనమ్ 119 కాల్స్

**షిల్లాంగ్, జూన్ 18:** హనీమూన్ మర్డర్ కేసులో మరో బిట్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఇప్పటి వరకు ఈ కేసులో లేని కొత్త పేరు తెరపైకి వచ్చింది. ఇటీవల మేఘాలయలో జరిగిన రాజా రఘువంశీ హత్య దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహా ప్లాన్ చేసి, హత్య కోసం కిరాయి హంతకులను నియమించుకున్నారు. మేఘాలయ హనీమూన్‌కి వెళ్లిన సమయంలో భార్య సోనమ్ దగ్గర ఉండీ తన భర్త రాజాను హత్య చేయించింది. ఈ కేసుకు సంబంధించి పోలీసు దర్యాప్తులో సోనమ్ కాల్ డేటాను విశ్లేషించగా మరో పేరు బయటకు వచ్చింది. సంజయ్ వర్మ అనే వ్యక్తికి సోనమ్ మార్చి 1 నుంచి మార్చి 25 వరకు 119 కాల్స్ చేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం, అతడి మొబైల్ నెంబర్ స్విచ్ ఆఫ్‌లో ఉంది. ఇద్దరి మధ్య జరిగిన ఈ ఫోన్ సంభాషణలపై ఇప్పుడు పోలీసులు దృష్టిసారించారు. మే 23న మేఘాలయాలోని తూర్పు ఖాసీ హిల్స్‌లో రాజాను హత్య చేశారు. వీ సావ్‌డాంగ్ జలపాతం సమీపంలోని లోయలో అతడి మృతదేహాన్ని జూన్ 2న గుర్తించారు. ఆ తర్వాత, జూన్ 08 సోనమ్ ఉత్తర్ ప్రదేశ్ ఘాజీపూర్ పోలీసుల ముందు లొంగిపోయింది. ఈ కేసులో రాజాను ముందుగా దావో అనే పిలిచే కత్తితో హత్య చేశారు. హత్య జరుగుతున్న సమయంలో సోనమ్ అక్కడే ఉందని, ఆమె భర్తపై దాడి తర్వాత అతను కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయిందని, ఆ తర్వాత మరికొన్ని కత్తి దాడుల తర్వాత రాజా రఘువంశీ చనిపోయినట్లు హంతకుల్లో ఒకరై విశాల్ సింగ్ పోలీసులకు చెప్పాడు.

## ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం

### బాలిలో దిగకుండానే వెనక్కి మళ్లిన విమానం

**న్యూఢిల్లీ, జూన్ 18:** తూర్పు ఇండోనేసియా లోని లెవోటోబి లకిలకి అగ్నిపర్వతం బద్దలవ్వడంతో దానికి సమీపంలో బాలికి వెళ్లే ఎయిరిండియా విమానం వెనక్కి మళ్లింది. అక్కడి నుంచి తిరుగుపయనమైన విమానం బుధవారం ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. దీంతో భారత్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి బాలికి వచ్చే పలు అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్టు తెలిపారు. అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని తూర్పు ఇండోనేషియా లోని నుసా టెంగారా ప్రావిన్స్ లోని విమానాశ్రయాన్ని మూసివేసినట్టు వెల్లడించారు. తూర్పు నుసా టెంగారా ప్రావిన్స్ లోని లెవోటోబి లకిలకి పర్వతం మంగళవారం విస్ఫోటనం చెందడంతో దాదాపు 11 కిమీ ఎత్తులో బూడిద ఎగసిపడినట్టు వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం అగ్నిపర్వతంలో మళ్లీ విస్ఫోటనం సంభవించడంతో 1 కిమీ ఎత్తులో దట్టమైన బూడిద ఎగసిపడుతున్నట్టు తెలిపారు. ఈ విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతం సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు స్థానిక విపత్తు నిర్వహణ సంస్థ అధికారి అవీ హల్లన్ తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చివరిసారిగా ఈ ఏడాది మేలో లకిలకి పర్వతం పలుమార్లు బద్దలయ్యిందని తెలిపారు.

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

### ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**హైదరాబాద్, జూన్ 18 :** బనకచర్ల విషయంలో ఏపీ దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపీలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపీలు, బీజేపీ ఎంపీలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపీ రవిచంద్ర, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఏపీ విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఏపీ రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సీఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఏపీ వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఏపీ వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఏపీ అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఏపీ నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.



## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

### హైదరాబాద్ అనుకూలమనన్న సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 18:** హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## బేగంపేటకు బాంబు బెదిరింపు

**హైదరాబాద్, జూన్ 18:** బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్ రావడం తీవ్ర కలకలం రేపింది. బుధవారం 10:30 గంటలకు బేగంపేట్ విమానాశ్రయంలో బాంబు ఉన్నట్లు కొందరు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది బాంబ్ స్క్వాడ్‌కు సమాచారం ఇవ్వగా.. వెంటనే వారు అక్కడకు చేరుకుని ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. విమానాశ్రయంలోని ఉద్యోగులందరినీ బయటకు పంపించి బాంబు స్క్వాడ్, ఎస్పీఎఫ్ పోలీసులు క్షుణ్ణంగా సోదాలు చేశారు. అయితే విమానాశ్రయంలో ఎలాంటి బాంబు లేదని.. అదంతా ఫేక్ కాల్‌గా బాంబు స్క్వాడ్ గుర్తించింది. కాల్ చేసిన నెంబర్ ఆధారంగా ఆగంతకుడిని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

### 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్.. వెలుగు చూస్తున్న అక్రమాలు

**హైదరాబాద్, జూన్ 18:** ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు.

### సిట్ కార్యాలయానికి ట్యాపింగ్ బాధితులు

ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితులకు వాంగ్మూలం ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి ఫోన్ ట్యాపింగ్ బాధితులు క్యూ కడుతున్నారు. బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సేకరిస్తోంది సిట్. ఇందులో భాగంగా బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చేందుకు సిట్ కార్యాలయానికి వచ్చారు. సిట్ అధికారుల నుంచి తన ఫోన్ ట్యాప్ అయినట్టు సమాచారం వచ్చిందని జైపాల్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. జైపాల్ నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనుంది సిట్. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్కరోజే 600 మంది ఫోన్లు ఒకేసారి ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో ఫోన్లు ట్యాప్ అయిన వారిని బాధితులుగా గుర్తించి వారికి సమాచారం ఇస్తున్నారు సిట్ అధికారులు. ఈకేసులో సాక్షులుగా వారిచ్చే వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నారు. ఈ క్రమంలో గత మూడు రోజులుగా పెద్ద మొత్తంలో బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసినట్లు తెలుస్తోంది.

## సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వడం కుదరదు

### ఏసీబీకి లేఖ ద్వారా కేటీఆర్ స్పష్టీకరణ



**హైదరాబాద్, జూన్ 18 :** సెల్‌ఫోన్ అప్పగించాలన్న అంశంపై ఏసీబీ నోటీసుకు మాజీ మంత్రి కేటీఆర్ లేఖ ద్వారా సమాధానం పంపారు. తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ చర్యను అంగీకరించేది లేదని తెలివినట్లు సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు. సెల్‌ఫోన్ స్వాధీనం ప్రాథమిక హక్కులకు, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందని, ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. ఏసీబీ అధికారుల ఆదేశాలపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చించారు. అనిశా అధికారులు ఆదేశించినట్లుగా మొబైల్ ఫోన్‌ను, ల్యాప్‌టాప్‌ను వారికి ఇవ్వాల్సిన అవసరం లేదని న్యాయవాదులు కేటీఆర్‌కు చెప్పినట్టు సమాచారం.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రైతుభరోసాపై మాట్లాడే అర్హత లేదు

- బీఆర్ఎస్ నాయకులకు మంత్రి తుమ్మల కౌంటర్
- వరుసగా నాలుగోరోజు రైతు ఖాతాల్లో నగదు జమ



హైదరాబాద్, జూన్ 18: రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. కానీ తాము ప్రకటించిన మేరకు నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలకు పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తుమ్మల అన్నారు. రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైత-ుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్పటికీ క్షమించదు'అని మంత్రి తుమ్మల అన్నారు.

# సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

## పోలీసుల తీరుపై కేటీఆర్ ఆగ్రహం

## కరికె కుంటయ్య కుటుంబానికి పరామర్శ



**రాజన్న సిరిసిల్ల, జూన్ 18:** కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారాయని పోలీసుల తీరు మారాయని సిరిసిల్ల శాసనసభ్యుడు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆత్మహత్యకు పాల్పడిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకుడు కరికె కుంటయ్య మృతదేహానికి నివాళులు అర్పించి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోనే మీడియాతో ఆయన మాట్లాడుతూ..బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు వస్తే వారిపైనే కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. కరికవేణి కుంటయ్య తమ పార్టీ కార్యకర్త అని, ఈ నెల 16న హైదరాబాద్‌లో తనను ఎసిబి అధికారులు పిలిచినప్పుడు ఆయన హైదరాబాద్ వచ్చి తనకు ధైర్యం చెప్పాడని తెలిపారు.ఆరోజు రాత్రికల్లా ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమైందో గాని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో మంచి వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచించానని అన్నారు.విషం తాగిన కుంటయ్య కిడ్నీలు ఫెయిలయ్యాయని, దురదృష్టవశాత్తు మంచి కార్యకర్తను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. లోపల తుఫాన్ వంటి బాధలను దాచుకుని ప్రజల కోసం పనిచేసిన కుంటయ్య తనకు అన్యాయం జరుగుతోందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే అతనిపైనే కేసు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం పోలీసుల తీరును అదుపులో పెట్టాలన్నారు. కుంటయ్య పెద్దకర్మ వరకు అయ్యే అన్ని ఖర్చులు పార్టీయే భరిస్తుందని అన్నారు. మృతుడి కుటుంబానికి అన్నిరకాలుగా తాము అండగా ఉంటామన్నారు. అతని ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిళ్లు అన్నీ పార్టీ చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, జడ్‌పి మాజీ ఛైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నా ఫోన్ ట్యాపింగ్ నిజం.. విచారణకు ఎక్కడికైనా వస్తా

## పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

**విశాఖపట్టణం, జూన్ 18:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది పచ్చి నిజమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తన ఫోన్‌తో పాటు భర్త, దగ్గర వాళ్ల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. విశాఖపట్నం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.'ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధరించారు. ఆనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తా. తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది. ఫోన్ ట్యాపింగ్.. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఆ ఇద్దరు కలిసి వేసిన స్కెచ్. కేసీఆర్ కోసం జగన్ నన్ను తొక్కి పెట్టాలని చూశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలిస్తే మీరు ఏం చేశారు అని నన్ను అడగొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితులు వేరు. అప్పుడు జగన్, కేసీఆర్ చేసినవి అరాచకాలు. వీరి అరాచకాలతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది. నేను జగన్‌కు తోడబుట్టిన చె÷-లలెల్ని. ఆ విషయం మరిచి నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు అని కుట్ర చేశారు. నా భవిష్యత్తును పాతిపెట్టాలని ఎన్నో చేశారు. నాకు మద్దతు పలికిన వాళ్లను బెదిరించారు. రాజకీయంగా నా వాళ్లు రానివ్వకుండా చేశారు. నేను తెలంగాణలో పార్టీ పెట్టడంలో జగన్‌కు ఏ సంబంధం లేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కి పెట్టాలని చూశారు. నా చుట్టూ పరిస్థితులను కష్టతరం చేశారు. నా ప్రతి పోరాటానికి అడ్డుపడ్డారు.' అని షర్మిల అన్నారు.

# రైతుల పక్షాన మరో పోరాటం

- కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతల తో కీలక సమావేశం
- రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్న బీఆర్ఎస్
- రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయం



**హైదరాబాద్, జూన్ 18:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు. ఃరాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# బనకచర్లతో వచ్చే నష్టమేమిటో

## ఉత్తమ్‌కు ఎంపీ అర్వింద్ సూటిప్రశ్న



**హైదరాబాద్, జూన్ 18 :** బనకచర్లతో తెలంగాణకు జరిగే అన్యాయమేంటో చెప్పమంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దగ్గర సమాధానం లేదని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. డైవర్షన్ రాజకీయాల కోసం ఆయన పవర్-పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాలను స్వీకరించాం. అనేక మంది దివ్యాంగులు వచ్చి తమ సమస్యలు తెలిపారు. వారికి ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. ప్రతి ప్లలెలో కాంగ్రెస్ ఇమేజ్ భూస్థాపితం అయింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సగం కాంగ్రెస్.. సగం బీఆర్ఎస్. కేసీఆర్ డైరెక్షన్‌లో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు ఆయన చేస్తున్న పని పవర్ పాయింట్ ప్రజంటేషన్. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నాటకాలాడుతున్నారు. బీజేపీపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నన్ను సిట్ పిలవలేదు. మహేశ్‌కుమార్ గౌడ్ ఫోన్ ఎందుకు ట్యాపింగ్ చేశారో అర్థం కావడం లేదు.. అని అర్వింద్ వ్యాఖ్యానించారు.

# గోశాలల నిర్మాణం ఆలోచన అద్భుతం

## గో సంరక్షణకు కమిటీ వేసి, నన్ను మెంబర్ చేయండి

## సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ సూచన

**హైదరాబాద్, జూన్ 18:** రాష్ట్ర ప్రభుత్వం కొత్త గోశాలలు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డికి భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతు న్నారని ఆరోపించారు. దీన్ని నివారించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరారు. 'మోడల్ గోశాలలు నిర్మించే నిర్ణయం చాలా మంచిదని అన్నారు. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేయండి. అందులో నన్ను కూడా సభ్యుడిగా నియమించండిని రాజాసింగ్ సిఎంకు సూచించారు. దేశంలోని ముఖ్యమంత్రులం దరిలో గోవులకు సేవ చేసే నిజమైన ముఖ్యమంత్రి ఎవరు అని అడిగితే గుర్తుకు వచ్చే రెండో పేరు మీదేని అన్నారు. . మొదటి పేరు యోగి ఆదిత్యనాథ్, రెండో పేరు రేవంత్ రెడ్డి. ఇలాంటి పనులు చేస్తే మీకు దేశంలో మంచి గుర్తింపు వస్తుంది. తెలంగాణలో గోవధను నిషేధించాలి' అని రాజాసింగ్ కోరారు. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ తయారు చేయాలని, అందులో ఒక మెంబర్‌గా తనను కూడా ఉంచాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ పనులన్నీ ముఖ్యమంత్రి చేస్తే భారత దేశంలో ఒక మంచి గుర్తింపు దొరుకుతుందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తెలంగాణలో గోవుల సంరక్షణకు ఎంత ఖర్చైనా ప్రభుత్వం వెనుకాడబోదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశుసంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం సమీపంలోని విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలన్నారు. వేములవాడలో కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చాలని సీఎం సూచించారు.

# గోదావరి వృథా జలాలను వాడుకోవాల్సిందే

## ఆనాడు కేసీఆర్ అభిప్రాయం కూడా ఇదే

## బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు

## బీసీ రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, జూన్ 18:** తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించేందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. కేసీఆర్ గోదావరి నీళ్లు సముద్రంలో వృథాగా పోకుండా వాడుకలోకి తేవాలని మాత్రమే అన్నాడు. కానీ, నదుల అనుసంధానం అంశానికి ఎప్పుడూ ఓకే చెప్పలేదు అని ఆమె వివరణ ఇచ్చారు. ఏపీ కోసం చంద్రబాబు పోరాటం చేస్తున్నారని చెబుతున్నారు. అలా అయితే మన సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న లాలూచీ ఏమిటి? అని ప్రశ్నించారు. నల్లమల టైగర్ అంటూ కాదు, పని చేసి చూపించండి 'రేవంత్ రెడ్డి నల్లమల టైగర్ అంటూ చెప్పుకుంటున్నారు. అది నిజమే అయితే బొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి. లేదంటే, మీరు కేవలం పేపర్ పులి అని ప్రజలకు తేటతెల్లం అవుతుంది,' అంటూ సెటైర్లు వేశారు. 'ఢిల్లీకి హాఫ్ సెంచరీ కొడుతున్నారు కానీ బీసీల కోసం అడగడంలేదు. బీసీ బిల్లు గురించి మోదీని అడగాలి,' అని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయం హక్కులు లభించేలా కేంద్రం వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, జులై 17న రైలు రోకో నిర్వహిస్తామని ప్రకటించారు. ఢిల్లీకి వెళుతున్న సీఎం.. బీసీ బిల్లు పట్టుకుని తిరిగి హైదరాబాద్‌కు రావాలి అంటూ హెచ్చరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
4 హైదరాబాద్ గురువారం 19 జూన్ 2025



# ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని ఈ ధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమవుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వ చ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం తప్పదు

## జీ7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, జూన్ 18 :** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# మావోలకు మరో ఎదురుదెబ్బ

- ఉత్తరాంధ్రలో ఎన్‌కౌంటర్
- రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి
- మృతుల్లో అరుణ, గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు
- రవిపై 25 లక్ష రివార్డు ప్రకటించిన ప్రభుత్వం
- ఎన్‌కౌంటర్‌తో గాజర్ల సొంతూరు వెలిశాలలో విషాదం



**వరంగల్, జూన్ 18:** ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు. ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

# ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి



## 3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన

**న్యూఢిల్లీ, జూన్ 18:** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ.3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ప్లాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# జమ్మూ కాశ్మీర్‌లో మూడో జోక్యం సహించం

- ట్రంప్‌కు స్పష్టం చేసిన మోడీ
- భారత విదేశాంగ కార్యదర్శి



**న్యూఢిల్లీ, జూన్ 18:** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. జీ7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు జమ్మూ కశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోదీ గుర్తు చేసినట్లు వివరించారు. మంగళవారం రాత్రి మోదీతో ట్రంప్ ఫోన్‌ల్లో మాట్లాడారని చెప్పారు. ఆ క్రమంలో అపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు మోదీ సోదాహరణగా వివరించారన్నారు. క్రమంలో జమ్మూ కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌కు మోదీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్ మధ్య పలు దఫాలుగా చర్చలు జరిపి.. ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే నిలువరించానంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోదీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం విదితమే. ప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం పాక్ సైతం భారత్ భూభాగంలోని క్షిపణులు, డ్రోనులతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.

# ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

## సెంట్రిఫ్యూజ్‌ల తయారీ కేంద్రంపై దాడి

**న్యూఢిల్లీ,జూన్ 18 :** ఇరాన్ అణుమూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయం ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇరాన్ నుంచి ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. దాని అణు కార్యక్రమాన్ని దెబ్బతీసేంతవరకు ఇజ్రాయెల్ ఆగేటట్లు లేదు. తాజాగా టెహ్రాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలక పరికరమైన సెంట్రిఫ్యూజ్‌ల తయారీకేంద్రంపై ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు దాడి చేశాయి. ఆ దేశ రాజధాని సమీపంలోని ఈ కేంద్రంపై దాదాపు 50 యుద్ధ విమానాలు ఏకకాలంలో విరుచుకుపడ్డట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దీంతోపాటు చాలా ఆయుధ తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే చేసిన వైమానిక దాడుల్లో ఇరాన్‌లోని అతిపెద్ద అణుకేంద్రమైన నతాంజ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ధ్రువీకరించింది. దీంతో ఆ సంస్థ ప్రాథమిక అంచనాలను సవరించిన్లట్లైంది. గతంలో ఈ సంస్థ అధిపతి గ్రోసి స్పందిస్తూ.. ఈ కేంద్రం అండర్‌గ్రౌండ్ నిర్మాణాలకు పెద్దగా నష్టం లేదని పేర్కొన్నారు. కానీ, ఆ తర్వాత అంచనాలను మార్చుకోవాల్సి వచ్చింది. ఉపగ్రహాల నుంచి సేకరించిన హైరిజల్యూషన్ చిత్రాలను విశ్లేషించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు.

## రేషన్ దుకాణాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి

- రేషన్ దుకాణాలపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాం
- రిజర్వేషన్ల ప్రకారమే రేషన్ షాపులు కేటాయించాలి
- మరికల్ మండల బిజెపి కార్యదర్శి పోలేమోనీ రమేష్ కుమార్

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 18 :** మరికల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ రేషన్ దుకాణాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని మరికల్ మండల బిజెపి పార్టీ కార్యదర్శి పోలేమోని రమేష్ కుమార్ కోరారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ రేషన్ దుకాణాలను రెవెన్యూ శాఖ పౌర సరఫరా శాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు ఇట్టి పథకాన్ని కొందరు డీలర్లు ప్రజలకు సక్రమంగా అందించడంలో విఫలమవుతున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల మరికల్ మండల కేంద్రంలో ఒక డీలర్స్ షాప్ లో 14 క్వింటాలన్నర సన్నబియ్యాన్ని హైదరాబాద్ చెందిన ఎంపోర్స్మెంట్ శాఖ అధికారులు పట్టుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న అట్టి రేషన్ దుకాణంలో బియ్యం ఎలా సరఫరా చేస్తారని ఆయన అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా అట్టి రేషన్ దుకాణాన్ని మరికెల్లో ఉన్న వారికి దుకాణాలకు ఇవ్వకుండా పక్క గ్రామమైన ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన డీలర్ కు అప్పజెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. వెంటనే అధికారులు స్పందించి అట్టిరేషన్ దుకాణాన్ని మరికల్ డీలర్లకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో మండల తాసిల్దార్ గారు స్పందించి మరికల్ డీలర్లకే పట్టుకున్న రేషన్ దుకాణాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సన్న బియ్యం పథకంలో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు కోరారు. రేషన్ దుకాణాలపై రిజర్వేషన్ల ప్రకారం కేటాయించాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు . ప్రస్తుతం మరికల్ మండల కేంద్రంలో .త్వరలోనే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్కు, నారాయణపేట ఆర్డీవోకు ,మండల తాసిల్దార్ కు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు.



**మరికల్ మండల తాసిల్దార్ వివరణ...**

మరికల్ మండల కేంద్రంలో ఇటీవల 14 క్వింటాలన్నర హైదరాబాద్కు చెందిన ఎంపర్స్మెంట్ పట్టుకోవడం జరిగింది ఇట్టి విషయంపై మరికల్ మండల తాసిల్దార్ రామకోటిని వివరణ అడగ్గా హైదరాబాద్కు చెందిన ఎంఫోర్స్మెంట్ అధికారుల ఆధ్వర్యంలోనే విచారణ జరిగిందని, ఇట్టి విషయంపై అధికారులతో చర్చిస్తామని ఆయన వివరించారు.

## అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం

### చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) విజయవాడ:** కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తుందని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చిన్న కుమారుడు హర్షిత్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మా అన్నపై మొదట హత్య కేసు పెట్టారు. మా నాన్నపై ఫోక్సో కేసు పెట్టారు. కేసుల పేరుతో లుక్ అవుట్ నోటీసులు ఇచ్చి వేధింపులకు గురి చేస్తున్నారు" అని హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. లిక్కర్ వల్ల మా కుటుంబం మొత్తం నాశనమైంది. మేము లిక్కర్ ఎప్పుడూ పంచ లేదు, విక్రయించలేదు. మాపై తప్పుడు కేసులు పెట్టారు. న్యాయస్థానంలో తేల్చుకుంటాం. మా గన్ మ్యాన్, పీఏ, మా సిబ్బందినీ కూడా బెదిరిస్తున్నారు. లిక్కర్ కేసులో ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నాం. మా వ్యాపార పనుల రీత్యా విదేశాలకు వెళ్తుంటే పారిపోతున్నామని ప్రచారం చేస్తున్నారు. మా పై పెట్టిన అక్రమ కేసులను మేము ధైర్యంగా ఎదుర్కొంటాం. మా అన్నపై కేసు పెట్టారు.. మా నాన్నపై కేసు పెట్టారు. నేను



మా అమ్మ మాత్రమే మిగిలి ఉన్నాం. మాపై కేసులు పెట్టినా కూడా మేము సిద్ధంగా ఉన్నామని హర్షిత్‌రెడ్డి చెప్పారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు: రాజ్ కుమార్ రెడ్డి

### తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించిన భీష్మరాజ్ ఫౌండేషన్ బృందం

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 18 :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యలను విద్యాలయ ప్రిన్సిపల్ ఉమాయ్ అగ్ర రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. అంతకుముందు ప్రిన్సిపల్, అధ్యాపకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మణిమాల, రమేష్ గౌడ్, రామాంజనేయులు, ప్రసాద్, చంద్రశేఖర్, రామన్ గౌడ్, రాజ్ కుమార్, అఖిల్, సంతోష్, నరేష్, కురుమూర్తి, రామకృష్ణ, సవిత, సీమ, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, సిబ్బందితో పాటు వందలాది మంది



విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,పంపిణీ

### ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 :** ఉప్పల్ శాంతినగర్ విద్యార్థులకు లోని పాఠశాల లో పాఠ్యపుస్తకాలు ను అందజేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు.ఉప్పల్ లోని శాంతినగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను మంగళవారం పంపిణీ చేసి మాట్లాడారు. అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు, గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తరగతి గదులు తెరుచుకోకముందే విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులను పాఠశాలకు చేరాయన్నారు. విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. ఉప్పల్ లో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉ



పయోగపడే విధంగా మౌలిక వసతులు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం, విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు జోషి, ,డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ , లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రేమ్, అలుగుల అనిల్ కుమార్, అల్వాల్ భాస్కర్, జనగాంరామకృష్ణ,అనిత ,రుతమాం ,సుశీల,ఉమ,బల్మల,నాగారం వెంకటేష్, కుశంగుల సతీష్ ముదిరాజ్, వెంకటేష్ సెట్,ప్రశాంత్ రెడ్డి, బజార్ నవీన్ గౌడ్, బొడిగె మల్లేష్, మోహన్,వంశి గౌడ్, ఇతరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ శాంతన్న పార్తివదేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణం 8వ వార్డు శ్రీనివాసపురం మాజీ సర్పంచ్ ఉమ్మల్ల శాంతన్న మరణించిన విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాంతన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇంటి పెద్ద ను కోల్పోవడం బాధాకరమని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. నివాళులర్పించిన నాయకులు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, భాస్కర్, సురేష్, రాంజీ నాయక్ గుజ్జుల రాములు, ఉమ్మళ్ల అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి





**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 18 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత జాతర మహోత్సవాల కార్యక్రమానికి నారాయణపేట జిల్లా భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి బుధవారం నాడు దర్శించుకున్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి వారిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని ఆయన వివరించారు. తీలేరు అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఊరేగింపుగా భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి నిర్వహించి అనంతరం శాలువాలతో సన్మాన కార్యక్రమాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తిప్పన్న, సంతోష్, హనుమంతు, నాయుడు, సంతోష్, గోపి, నందు, చిన్న వెంకటన్న పెద్ద కురుమన్న, ఆశన్న, వెంకటన్న శ్రీనివాసులు మణికొండ వెంకటన్న రామచంద్రయ్య మైబు వెంకటయ్య,కురుమన్న ఎల్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## వీధి కుక్కల విహారం



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. వాహనదారులను, పాదాచారులను విద్యార్థులు వృద్ధులు రోడ్డుమీదికి రావాలంటే జక్కుతున్నారు. కుక్కల బెడతతో ప్రాణ భయం ఉందని పలుమార్లు అధికారులకు చెప్పిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## పంట పొలాలలో కాంగ్రెస్ పార్టీ జెండాల ఏర్పాట్లు



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 18 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా ఇవ్వడంతో నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పూసలపాడు గ్రామంలో బుధవారం రైతన్నలు ఆనందంతో... సంతోషంతో కాంగ్రెస్ పార్టీ జెండాలను పంట పొలాలలో ఏర్పాటులు చేసుకున్నారు. మరికల్ మండలంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పేరు జోరుగా రైతన్నలు చర్చించుకుంటున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
గురువారం
19 జూన్ 2025


# సింధూర ఆప్ రేషన అభినందనీయం

## భారత దేశం ప్రభుత్వం దృఢమైనప్రతిస్పందనగా సింధూర ఆప్ రేషన అభినందనీయం

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఇటీవల భారతదేశంలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ దాడికి భారత ప్రభుత్వం దృఢమైన ప్రతిస్పందనగా "ఆపరేషన్ సిందూర్" అనే సైనిక చర్యను విజయవంతంగా నిర్వహించింది. దేశం అంతటా ఈ చర్యను విజయోత్సవంగా అభినందించడమే కాక, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత దేశం తీసుకున్న నిశ్చయాన్ని చాటిచెప్పింది. ఈ నేపథ్యంలో, దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న విద్యావేత్తలు ఈ దాడికి సంబంధించి తమ అభిప్రాయాలను విశ్లేషణాత్మక వ్యాసాల రూపంలో వ్యక్తీకరించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం తీసుకుంటున్న దృఢ వైఖరిని వారు వివరంగా చర్చించారు. ఈ రచనలను సంకలనం చేసి, ప్రత్యేక గ్రంథంగా రూపొందించగా, ఆ పుస్తకాన్ని ఏబీఆర్ఎస్ఎం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ వై.వి. రామిరెడ్డి మరియు రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ డాక్టర్ ఎన్. బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఈ పుస్తకం భారతదేశ ప్రజలలో దేశభక్తిని పెంపొందించడమే కాక, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏర్పడిన అఖండ ఐక్యతకు చిహ్నంగా నిలుస్తోంది.



# ముందస్తు వర్షాకాలం సందర్భంగా శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్

## రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జూన్ 18 :** రాబోయే వర్షాకాల నేపథ్యంలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కి సంబంధించిన కార్యక్రమం లో బుధవారం రామంతపూర్ డివిజన్లోని కామాక్షి పురం, వివేక్ నగర్, లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొని స్థానిక పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని శానిటేషన్ వారికి ప్రజలకి తెలియ జేయడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ సీనియర్ మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసచారి, కాలనీ మాజీ అధ్యక్షులు తమ్మలి రవి, కాలనీ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, కల్మ కళ్ళ లింగం, రాజ్ కుమార్, నరేందర్, వివేక్ నగర్ అధ్యక్షులు అశోక్ రాజా ఎస్ఎఫ్ఏ బాబురావు, మరియు జిహెచ్ఎంసి సిబ్బంది కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.



# చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై చంద్రగిరి రగులుతోంది

- ఎస్వీ యూనివర్సిటీ వద్ద పెద్ద ఎత్తున నిరసనలు..
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన వైసిపి నేతలు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. సేవ్ డెమొక్రసీ.. సేవ్ ఏపీ.. వి సపోర్ట్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ముందున్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి అరెస్టులు కూటమి ప్రభుత్వ అరాచకాలకు పారాకాష్టగా భావిస్తున్నామని, అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. చెవిరెడ్డి అక్రమ అరెస్టును సంఘటితంగా ఎదుర్కొంటామని, ఆయనకు ఏ సబంధంలేని లిక్కర్ స్కాంలో అక్రమంగా అరెస్టు చేసిన చెవిరెడ్డి అతి త్వరలో కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అరెస్టులతో చెవిరెడ్డిని భయపెట్టలేరని, ఉద్యమమే ఊపిరిగా పెట్టుకున్న నాయకుడు చెవిరెడ్డి అన్నారు. అసలు చెవిరెడ్డిని ఎందుకు అరెస్టు చేశారు.. చంద్రగిరి ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నందుకు అరెస్టు చేశారా..? కరోనాలో పార్టీలకు అతీతంగా అందరినీ కాపాడినందుకు అరెస్టు చేశారా..? పండుగలు వస్తే ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకులా కానుకలు పంపించి ప్రజల కళ్లలో ఆనందం చూసినందుకు అరెస్టు చేశారా..? కోట్ల రూపాయలు ఖర్చు చేసి పల్లె ప్రగతిని పరుగులు పెట్టించినందుకు అరెస్టు చేశారా..? దేనికోసం..? సిట్ అధికారులు ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి ఇదంతా చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెవిరెడ్డికి ఆయన కుటుంబానికి అండగా నిలబడి సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు.



**చెవిరెడ్డి ఇంటికి చేరిన నేతలు, కార్యకర్తలు**

సిట్ అధికారులు అక్రమంగా చెవిరెడ్డిని అరెస్టు చేయడంతో ఆ కుటుంబానికి మేమున్నామని భరోసా కల్పించేందుకు చంద్రగిరి నియోజకవర్గంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తుమ్మలగుంటలోని చెవిరెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఇంటి వద్దనున్న చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీకి, తల్లి మునిరాజమ్మలకు ధైర్యం చెప్పారు. అన్న తిరిగి ఇంటికి వచ్చేంత వరకు తామంతా ఆ కుటుంబానికి అండగా నిలబడి పోరాటాలు చేస్తామని ప్రతిన బూనారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు దామినేటి కేశవులు, చిన్ని యాదవ్,మల్లం చంద్రమౌళి రెడ్డి, నంగా నరేష్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, పూతలపట్టు లోక,హేమేంద్రికుమార్ రెడ్డి,యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి, డిల్లీ భాను కుమార్ రెడ్డి, యశోదమ్మ,దీపికా చంద్రమౌళి రెడ్డి,మొక్కల భారతి, మొక్కల తిమ్మారెడ్డి, నెల్లేపల్లి వెంకటేష్, విడుదల మాధవ రెడ్డి, శివశంకర్, శివశంకర్ రాజు,మల్లారపు శ్రీరాములు,మల్లారపు వాసు, సాంబయ్య యాదవ్,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, చంద్రబాబు, ఓబుల్ రెడ్డి,చెంగల్ రెడ్డి,డాక్టర్ జయకర్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్'రాజ్యాంగ వ్యతిరేకం: ఏ ఐ వై ఎఫ్

**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** ఆపరేషన్ కగారి పేరుతో మావోయిస్టులు గిరిజనులను పిట్టల్లా కాల్చి చంపడం రాజ్యాంగ వ్యతిరేకమని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ అన్నారు. బుధవారం కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. మాట్లాడుతూ.. ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. అడవుల్లో యురేనియం బాక్సైట్ వంటి విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని మావోయిస్టులను చంపి తరిమేసి కార్పొరేట్లకు కట్టబెట్టటమే ఆపరేషన్ అక్క ఉద్దేశం అన్నారు. పౌరులను కలిసి చంపే హక్కు రాజ్యాంగంలో ఎవరికి కల్పించలేదన్నారు. అడ ఈనెల 23న ఆపరేషన్ కగార్ ఆపాలని హైదరాబాద్ రాజ్ భవన్ ముట్టడి ఉందని పెద్ద సంఖ్యలో పాల్గొనాలి అన్నారు. మావోయిస్టులు గిరిజనులను కాల్చి చంపి పచ్చని అడవుల్లో రక్తపు వేరులు పారిస్తున్నారని, కేంద్రానికి ఈ హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. దేశ పౌరుల డబ్బులు ఖర్చు పెట్టి దేశ పౌరులైన మావోయిస్టులు గిరిజనులను కాల్చి చంపటం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు గోపాలకృష్ణ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి ఎత్తం విష్ణు నాయకులు రామకృష్ణ చందు రాజేష్ పల్లవి పాల్గొన్నారు..



# మృతుడికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి




**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణం శ్రీనివాసపురం 8వ, వార్డ్ కు చెందిన మాజీ సర్పంచ్ కీ" శే. ఉమ్మల శాంతయ్య అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్నికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్లకాపర్ల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, బిఆర్ఎస్ రైతు సమితి అధ్యక్షులు దేవర్ల నరసింహ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పసుల బాలకిష్టయ్య ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాబు నాయక్, సిరువాటి శంకర్,సిరువాటి కృష్ణయ్య , సేవ్య నాయక్, వెంకటేష్, పసుల భరత్, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహానికి ఘన సన్మానం



**నేటిసాక్షి,నారాయణపేట, జూన్ 18 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో గల చత్రపతి శివాజీ విగ్రహానికి భీష్మ ఫౌండేషన్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీష్మ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పెద్ద కురుమన్న, ఆశన్న, వెంకటన్న,శ్రీనివాసులు, రామచంద్రయ్య,వైబన్న, కురుమన్న, సంతోష్ కుమార్, గోవర్ధన్, హనుమంతు, నందు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త నియోజకవర్గంగా మారనున్న మరికల్...!?



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 18 :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కొత్తగా నాలుగు నియోజకవర్గాలు ఏర్పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలు జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉన్నాయి. కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయని చర్చించుకుంటున్నారు. దీంతో నియోజకవర్గాల సంఖ్య ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 18కి చేరుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. 2027 నాటికి జనాభా లెక్కలు పూర్తికానున్నాయి. అనే పద్యంలోని కొత్త నియోజకవర్గంలో నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. మరికల్ మండలం లో ప్రతి గ్రామంలో మరికల్ కొత్త నియోజకవర్గంగా ఏర్పాటు కానున్నదని అందరి నోటా జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కర్ణాటక రాష్ట్రం లో హుస్కోట వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన కుటుంబ సభ్యులను గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి యం థామస్ గంగాధర్ నెల్లూరు మండలం తూంగుంద్రం గ్రామంనికి చెందిన మురగ రెడ్డి కుమారుడు ఆర్టీసీ డ్రైవర్ కరుణ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు మీ కుటుంబాన్ని అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని మీకు ఏ కష్టమొచ్చినా మీ కుటుంబ సభ్యులుగా ఉంటూ ఆదుకుంటామని కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసా ఇచ్చారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
గురువారం
19 జూన్ 2025
హైదరాబాద్



# నాలుగు రోజుల టెస్టులకి ఐసీసీ గ్రీన్ సిగ్నల్



నాలుగు రోజుల టెస్టులకు ఐసీసీ పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. అయితే ఇది 2025-27 ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ నుంచి కాకుండా 2027-29 డబ్ల్యూటీసీ నుంచి అమలవుతుందని తెలుస్తోంది. అయితే చిన్న దేశాలకు లబ్ధి చేకూర్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే పెద్ద దేశాలైన ఇండియా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మాత్రం ఎప్పటి మాదిరిగానే ఐదు రోజుల టెస్టులను ఆడేందుకు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. గతవారం జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్ సందర్భంగా నాలుగు రోజుల టెస్టులపై చర్చ జరగగా, దీనికి సూత్రప్రాయంగా ఐసీసీ చైర్మన్ జై షా అంగీకరించినట్లు సమాచారం. నిజానికి చాలాకాలంగా నాలుగు రోజుల టెస్టులపై చర్చ జరుగుతోంది. చాలా బోర్డులు దీనిపై ఐసీసీపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అయితే మరో రెండేళ్లలో నాలుగు రోజుల టెస్టులు సాకరమయ్యేందుకు అవకాశమున్నట్లు సమాచారం. నాలుగు రోజుల టెస్టుల ద్వారా చాలా తక్కువ సమయంలో ఎక్కువ టెస్టులు ఆడేందుకు చిన్న దేశాలకు ఉపయుక్తంగా ఉంటుందని ఐసీసీ భావిస్తోంది. నిజానికి పెద్ద దేశాలు మినహా చిన్న దేశాలు ఆడుతున్నప్పుడు, టెస్టులు మూడు, నాలుగు రోజుల్లోనే ముగిసి పోతున్నాయి. అలాగే ఆర్థికంగానూ ఐదు రోజుల పాటు టెస్టులను నిర్వహించడం కొన్ని చిన్న బోర్డులకు తలకు మించిన భారంగా మారుతోంది. అందుకే నాలుగు రోజుల టెస్టులకు డిమాండ్ చేశాయి. తాజా డబ్ల్యూటీసీ చాంపియన్ సౌతాఫ్రికా కూడా నాలుగు రోజుల టెస్టుల కోసం పట్టు పట్టినట్లు సమాచారం. ఇక 2017లోనే నాలుగు రోజుల టెస్టులను ప్రయోగాత్మకంగా ఆమోదం లభించింది. గతనెలలో జింబాబ్వేతో ఇంగ్లాండ్ నాలుగు రోజుల టెస్టు ఆడగా, 2019, 2023లో ఐర్లాండ్ తోనూ ఇంగ్లీష్ జట్టు నాలుగు రోజుల టెస్టులో తలపడింది. మరోవైపు నాలుగు రోజుల టెస్టులపై గతంలో కొన్ని విమర్శలు వచ్చాయి. భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఈ విధానానికి ససేమిరా అన్నాడు. టెస్టులు ఐదు రోజుల పాటు సాగాలని గళం విప్పాడు. ఇక 2025-27 ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ మంగళవారమే ప్రారంభమైంది. శ్రీలంక- బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టుతో ఈ సైకిల్ స్టార్ట్ అయింది. ఈ సైకిల్లో మొత్తం 27 టెస్టు సిరీస్ లు జరుగుతాయి. అందులో 17 సిరీస్ లు రెండు టెస్టులవి కాగా, మూడు టెస్టుల సిరీస్ లు ఆరున్నాయి. ఇక ఇంగ్లాండ్, ఇండియా, ఆస్ట్రేలియా మాత్రమే పరస్పరం ఐదు టెస్టుల సిరీస్ మ్యాచ్ లు ఆడుతున్నాయి. ఇక గతవారం జరిగిన 2023-25 డబ్ల్యూటీసీ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించిన సౌతాఫ్రికా 27 ఏళ్ల తర్వాత తొలి ఐసీసీ టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే.

# వన్డేల్లో కొత్త కెప్టెన్‌ను బీసీసీఐ నియమించే అవకాశం



రోహిత్ శర్మ ఇటీవల టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతకుముందు2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీం ఇండియా ఓటమి తర్వాత రోహిత్ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడం ప్రతికూల ప్రభావం చూపనుంది. తాజాగా వన్డే క్రికెట్ నుంచి కూడా రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ వన్డే ఫార్మాట్లో రోహిత్ శర్మ కొనసాగినా కెప్టెన్సీ మార్పు జరిగే అవకాశం ఉందని ప్రచారం జోరందుకుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డురోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ ఆటగాళ్లకు బాధ్యత అప్పగించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ రోహిత్ శర్మ ఈ 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి రిటైర్ అయితే, వన్డేల్లో భారత జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారో చూడాలి. భారత వన్డే జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ కొనసాగుతున్నాడు. ఇటీవల టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఒకవేళ వన్డేల నుంచి రోహిత్ శర్మ రిటైర్ అయితే, పరిస్థితి ఏంటని పెద్ద ప్రశ్న తలెత్తవచ్చు. ఇటీవల శుభ్‌మాన్ గిల్‌ను భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. గిల్ పేరుతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్ పేర్లు వినిపించగా.. చివరికి హెడ్ కోచ్ గౌతం గంభీర్, సెలెక్టర్లు గిల్ వైపు మొగ్గుచూపారు. రోహిత్ శర్మ తర్వాత, వన్డేల్లో భారత జట్టు కెప్టెన్ రేసులో ఐదుగురు ఆటగాళ్ల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారు గిల్, హార్థిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్. అయతే రాహుల్ కు పగ్గాలు ఇచ్చే అవకాశం తక్కువే. పాండ్యా తరచు గాయాలపాలవుతుంటాడు. గిల్, అయ్యర్, పంత్ మధ్య వన్డే కెప్టెన్సీ కోసం పోటీ ఎదు-రవుతుంది. టెస్టులకు ఎలాగూ కెప్టెన్ చేశారు కనుక శుభ్‌మన్ గిల్ వన్డేల్లోనూ సారథ్య బాధ్యతలు అందుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయి. రిషబ్ పంత్, అయ్యర్‌ల నుంచి గిల్‌కు పోటీ ఎదురవ్వొచ్చు. ఒక్కో ఫార్మాట్ కు ఒక్కో కెప్టెన్ బదులుగా రోహిత్ ఉన్న సమయంలోనే కెప్టెన్సీ పగ్గాలు మరో ప్లేయర్‌కు దక్కడాన్ని కొట్టిపారేయలేం. వన్డేల్లో కెప్టెన్‌గా రేసులో అయ్యర్ పేరు కచ్చితంగా ఉంటుంది. ఐపీఎల్ గత 4 ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్‌గా తానేంటో నిరూపించుకున్నాడు. బ్యాటర్‌గానూ సత్తా చాటుతున్నాడు. దేశవాలీలోనూ మ్యాచ్‌లాడి మరింత రాటుదేలాడు. గిల్, అయ్యర్‌లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తారో నని క్రికెట్ ప్రేమికులు అప్పుడే డిస్కషన్ మొదలుపెట్టారు. భారత జట్టుకు ప్రస్తుతం 3 ఫార్మాట్లలో ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు ఉన్నారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్టుల్లో కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో భారత జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ శర్మ వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకు ఆడతాడని అతడి సన్నిహితులు చెబుతున్నారు. కానీ కెప్టెన్‌గా హిట్ మ్యాన్‌నే కొనసాగిస్తారని ఎవరూ గ్యారంటీ ఇవ్వలేరు.

# టెస్టు కెప్టెన్సీని నేనే వద్దనుకున్నా

## స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా




టీమ్‌ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ టెస్టులకు గుడ్ బై చెప్పడంతో జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రానే కెప్టెన్ అవుతాడని అందరూ భావించారు. అప్పటికే రోహిత్?కు డిప్యూటీగా ఉన్న బుమ్రాకు సెలక్టర్లు కెప్టెన్‌గా ప్రమోషన్ ఇవ్వడం పక్కా అనుకున్నారు. కానీ, యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ వైపు మొగ్గు చూపిన సెలక్షన్ కమిటీ అతడికి జట్టు పగ్గాలు అప్పగించింది. దీంతో సీనియర్ బుమ్రాను కాకుండా గిల్‌కు నాయకత్వ బాధ్యతలు ఇవ్వడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. దీనిపై బుమ్రా తాజాగా స్పందించాడు. టెస్టు కెప్టెన్సీని తానే వద్దనుకున్నట్లు బుమ్రా తెలిపాడు. ఈ విషయాన్ని బీసీసీఐకు ఐపీఎల్ సమయంలోనే చెప్పినట్లు పేర్కొన్నాడు. రీసెంట్‌గా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తీక్‌తో ఓ టీవీ కార్యక్రమంలో బుమ్రా మాట్లాడాడు. ఈ సందర్భంగా తాను టెస్టు కెప్టెన్సీని తిరస్కరించడానికి కారణాలు చెప్పాడు. వర్క్ లోడ్ కారణంగానే కెప్టెన్సీ వద్దనుకున్నానని చెప్పాడు. నాయకత్వం కన్నా బౌలింగ్‌కే ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నట్లు వివరించాడు. 'నా నిర్ణయం వెనుక పెద్ద పెద్ద కథలు లేవు. కాంట్రవర్సీలు కూడా లేవు. ఐపీఎల్ సమయంలో రోహిత్, విరాట్ రిటైర్ కాకముందే నేను బీసీసీఐతో మాట్లాడాను. ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల సిరీస్‌లో నా వర్క్‌లోడ్ గురించి చర్చించా. నా వెన్ను పరిస్థితి గురించి సంబంధిత వ్యక్తులతోనూ మాట్లాడాను. సర్జన్‌ను కూడా సంప్రదించాను. వర్క్‌లోడ్ విషయంలో ఎంత తెలివిగా ఉండాలో వాళ్లెప్పుడూ చెబుతుంటారు. వాళ్లతో చర్చించిన అనంతరం కొంచెం తెలివిగా ఉండాలని నిర్ణయించుకున్నా. ఆ తర్వాత బీసీసీఐతో మాట్లాడా. కెప్టెన్సీ రేస్‌లో నన్ను పరిగణనలోకి తీసుకోవద్దని చెప్పేశా"బీసీసీఐ నాకు కెప్టెన్సీని బాధ్యతలు ఇవ్వాలని భావించింది. కానీ నేనే వద్దన్నాను. ఎందుకంటే, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లకు ఒకరు, రెండు మ్యాచ్‌లకు ఇంకొకరు కెప్టెన్‌గా ఉండడం కరెక్ట్? కాదు. నేను జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తా. కెప్టెన్‌గానే కాదు. ఆటగాడిగా కూడా జట్టుకు ఎంతో చేయగలను. కెప్టెన్సీ ఒక హోదా. కెప్టెన్సీ గొప్ప గౌరవం. బాగా కష్టపడడం వల్లే నాకు ఆ అవకాశం వచ్చింది. నేను ప్లేయర్?గా జట్టుకు ఎక్కువ సేవ చేయాలనుకుంటున్నా. అది బీసీసీఐ కూడా చెప్పా' అని బుమ్రా వివరించాడు. టెస్టుల్లో బుమ్రా ఇప్పటికి మూడు మ్యాచ్‌ల్లో జట్టను నడిపించాడు. 2022లో ఇంగ్లాండ్‌పై మ్యాచ్‌లో తొలిసారి కెప్టెన్సీ వహించాడు. మూడు మ్యాచ్‌ల్లో 1 టెస్టులో టీమ్‌ఇండియా నెగ్గింది. మరో రెండింట్లో ఓడింది.



# అనికేత్ వర్మ అద్భుత ప్రదర్శన

ఐపీఎల్ 2025వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (జట్టు కావ్య మారన్ సారథ్యంలో కొనుగోలు చేసిన యువ ఆటగాడు అనికేత్ వర్మ, మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్ 2025లో తన సత్తా చాటాడు. అయితే, అతని అద్భుతమైన బ్యాటింగ్‌కు వానదేవుడు అడ్డు తగిలాడు. పుణెలో జరుగుతున్న 2025లో ఈ సంఘటన జరిగింది. అనికేత్ వర్మ కేవలం 39 బంతుల్లోనే 91 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి, తాను ఎందుకు ఇంతటి చర్చనీయాంశంగా మారాడో నిరూపించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అనికేత్ 7 బౌండరీలు, 7 భారీ సిక్సర్లు బాది, మైదానం నలుమూలలా పరుగులు పిండుకున్నాడు. అతని బ్యాటింగ్ దూకుడు చూస్తుంటే, సులభంగా సెంచరీ సాధించేలా కనిపించాడు. అనికేత్ వర్మ అద్భుతమైన బ్యాటింగ్‌తో అతని జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తున్న సమయంలో, వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. అనికేత్ శతకాన్ని మిస్ చేసుకోవడం, అతని అభిమానులతో పాటు క్రికెట్ ప్రేమికులందరికీ నిరాశను కలిగించింది. అయినప్పటికీ, అతని ఈ మెరుపు ఇన్నింగ్స్ అతని ప్రతిభను మరోసారి చాటి చెప్పింది.

# కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడు

## గిల్‌పై జోస్ బట్లర్ ప్రశంసల జల్లు



టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల నైపుణ్యాలు ఒక్కటైతే శుభ్‌మన్ గిల్ అని కొనియాడాడు. కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడని అభిప్రాయపడ్డాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. అయితే కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో మాట్లాడిన బట్లర్.. శుభ్‌మన్ గిల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. మాట్లాడేటప్పుడు అతను చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు. కానీ మైదానంలో దూకుడుగా ఉంటాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మన్ గిల్ అనేది నా అభిప్రాయం. అతను ఈ ఇద్దరి దిగ్గజాల నుంచి ఎంతో నేర్చుకున్నాడు. కానీ చాలా వరకు తన ఆటపై సొంత ముద్ర వేసుకున్నాడు.టెస్ట్ క్రికెట్‌లో సారథ్యం వహించడం అంటే దేశంలో మూడో లేదా నాలుగో వ్యక్తికి దక్కే అత్యంత ప్రభావవంతమైన హోదా లాంటిది. శుభ్‌మన్ గిల్ క్రీజులో ఉన్నప్పుడు బ్యాటర్‌గా ఉండాలని కోరుకుంటాడు. ఆ తర్వాతే అతను తన కెప్టెన్సీపై ఫోకస్ పెడుతాడు. బ్యాటింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడి తీసుకోడు. రెండు పాత్రలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తాడు.ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చూసి అవాక్కయ్యాను. వయసులో నా కంటే అతను 20 ఏళ్లు చిన్నవాడు. కానీ అతను తన బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేశాడు. 35 బంతుల్లో సెంచరీ చేశాడు.'అని ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో స్టువర్ట్ బ్రాడ్ చెప్పుకొచ్చాడు.

# పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్

## భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ కు ఎంపిక



టీమ్ఇండియా యంగ్ పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్ దక్కింది. అతడు ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?లో తొలి మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. భారత్ జట్టులో అతడిని చేర్చుతున్నట్లు బీసీసీఐ తాజాగా వెల్లడించింది. ఈ మే-రకు ఓ పోస్ట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు కోసం హర్షిత్ రానా టీమ్ఇండియాతో చేరనున్నాడు' అని ట్వీట్ చేసింది.అయితే ఇటీవల ఇండియా ఏ జట్టుకు ఎంపికైన హర్షిత్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లోనే ఉన్నాడు. అక్కడ ఇండియా ఏ తరఫున ఆడిన రాణాను బీసీసీఐ తిరిగి భారత్?కు పంపలేదు. అలాగే వర్క్ లోడ్ కారణంగా బుమ్రా ఆడని మ్యాచ్?ల్లో హర్షిత్ బరిలో దిగే ఛాన్స్ ఉంది. కాగా, హర్షిత్ గతేడాది ఆస్ట్రేలియా సిరీస్?లో టెస్టు అరంగేట్రం చేశాడు. కానీ ఆ సిరీస్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. 2 మ్యాచ్‌ల్లో నాలుగే వికెట్లు పడగొట్టాడు.

తొలి టెస్టుకు భారత జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...







## జూలై 25కు కింగ్‌డమ్

# లాక్ అయ్యిందా?

విజయ్ దేవరకొండ కెరీర్‌లో తెరకెక్కుతున్న అత్యంత కీలకమైన చిత్రం 'కింగ్‌డమ్'. తాజా సమాచారం ప్రకారం, 'కింగ్‌డమ్' సినిమా జూలై 25న, శుక్రవారం విడుదల కానుందని ఓ వార్త వైరల్ అవుతుంది. అధికారికంగా ఈ విషయంపై మేకర్స్ ప్రకటించనప్పటికీ, ఆ డేట్‌కే సినిమాను ప్లాన్ చేశారని ప్రచారం సాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. గతంలో లైగర్, ఫ్యామిలీ స్టార్ వంటి ఫ్లాప్స్ కారణంగా.. విజయ్ మార్కెట్ మీద చాలా ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో 'కింగ్‌డమ్' ద్వారా తన కెరీర్‌ను మళ్లీ పైకి తీసుకెళ్లాలన్న నమ్మకంతో విజయ్ అడుగులు వేస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి జెర్సీ వంటి హిట్‌ను అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది అత్యధిక బడ్జెట్ కలిగిన పాన్ ఇండియా చిత్రం. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజయ్ లుక్ అన్నీ కలిసి సినిమాపై పాజిటివ్ బజ్ తెచ్చాయి. అయితే, టీజర్ తర్వాత ఎలాంటి ప్రమోషనల్ మెటీరియల్ విడుదల కాలేదు. పాటలు, ట్రైలర్ లేదా మీడియా ఈవెంట్లపై ఎటువంటి అప్‌డేట్లు లేకపోవడం కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. సాధారణంగా ఇలాంటి భారీ చిత్రాలు విడుదలకు రెండు నెలల ముందే సాంగ్స్, ఈవెంట్లు మొదలవుతాయి. కానీ 'కింగ్‌డమ్' మేకర్స్ ఇప్పటికీ ప్రమోషనల్ కార్యక్రమాలపై మౌనమే పాటిస్తున్నారు. ఫ్యాన్స్ మాత్రం చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన కోసం ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తన కెరీర్‌ను మళ్లీ నిలబెట్టుకోవాలనుకునే విజయ్ దేవరకొండకు ఈ సినిమా ఎంతో ముఖ్యం. మరి ఏం జరుగుతుందో చూడాలి.




# ది రాజాసాబ్..

## ఓ ఎమోషనల్ స్టోరీ

### చిత్రకథపై దర్శకుడు మారుతి

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఫిల్మ్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కథను ఉద్దేశించి దర్శకుడు మారుతి జాతీయ మీడియాతో మాట్లాడారు. ఇదొక ఎమోషనల్ స్టోరీ అని చెప్పారు. ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారన్నారు. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ స్క్రీన్స్‌పై ఇప్పటివరకూ రాలేదన్నారు. 'ఇదొక ఎమోషనల్ ఫిల్మ్. ఎన్నో భావోద్వేగాలు ఇందులో ఉంటాయి. తాతయ్య, నానమ్మ, మనవడి కథను ఇందులో చూపించనున్నాం. స్క్రీన్‌పై చూసిన తర్వాత ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారు' అని మారుతి తెలిపారు. 'హవేలి రాజ్‌మహల్' సెట్, వీఎఫ్‌ఎక్స్ వర్క్‌ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'ప్రభాస్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, కథకు అనుగుణంగా భారీ సెట్స్ ఏర్పాటుచేశాం. వీఎఫ్‌ఎక్స్ విషయానికి వస్తే.. ప్రభాస్ సినిమాపై ప్రేక్షకుల్లో ఒక అంచనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా వీఎఫ్‌ఎక్స్ వర్క్స్‌పై దృష్టిపెట్టాను. అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. నిర్మాణ సంస్థ కూడా బడ్జెట్ విషయంలో ఎక్కడా వెనుకాడలేదు. ప్రేక్షకులను మేము మోసం చేయాలనుకోవడం లేదు. వాస్తవికతకు వీఎఫ్‌ఎక్స్‌ను జోడించాలనేదే మా ఉద్దేశం. పూర్తిస్థాయిలో ఒక అబద్ధపు ప్రపంచాన్ని సృష్టించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు' అని ఆయన చెప్పారు. సినిమా కోసం ప్రభాస్ ఎంతో శ్రమించారన్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించేందుకు ఆయన అన్నివిధాలుగా కష్టపడుతుంటారని వివరించారు. డిసెంబర్ 5న పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు. సంజయ్‌దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ విడుదలైంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 3 గంటల నిడివితో ఇది విడుదల కానుందని టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో మారుతి తెలిపారు. 'రాజాసాబ్' కోసం నిర్మించిన హవేలి రాజ్‌మహల్ సెట్‌ను టీమ్ ఇప్పటికే మీడియాకు చూపించింది. దాదాపు రూ.7 కోట్లకు పైగా ఖర్చుతో ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ నిర్మించిన ఆ సెట్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.




## కియారా కోసం యష్ త్యాగం

కేజీఎఫ్' సిరీస్ ద్వారా దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న కన్నడ స్టార్ యష్.. తన కొత్త ప్రాజెక్ట్ 'టాక్సిక్' కోసం మరింత ఆసక్తికరంగా ప్రిపేర్ అవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా, ఇప్పటికే యష్ బర్త్‌డే స్పెషల్‌గా విడుదలైన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ కూడా నటిస్తున్నారు. అయితే చిత్ర షూటింగ్ మొదలైన కొద్దికాలానికే కియారా గర్భవతిగా మారిన విషయం తెలిసిందే. అయితే గర్భవతిగా ఉన్న కియారాకు షూటింగ్ షెడ్యూల్ సులభంగా ఉండాలనే ఉద్దేశంతో, యష్ తన భాగమైన కొన్ని ముఖ్యమైన సన్నివేశాల షూటింగ్‌ను, బెంగళూరులో కాకుండా, ముంబైకి మార్చాలని నిర్ణయించారట. దీంతో ఆమెకు ప్రయాణ బాధ్యత తగ్గింది. ముంబైలోనే యష్, కియారాల మధ్య సన్నివేశాలను, త్వరగా షూట్ చేసి పూర్తి చేశారట. ఈ విషయం బయటకు వచ్చాక, యష్ సెన్సిటివిటీ, సహనభావం చూసిన ప్రేక్షకులు, అభిమానులు ఆయన పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటీమణి ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, షూటిం గ్ లొకేషన్ మార్చడం నిజంగా అరుదైన విషయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.

## చిరును డ్రిల్ మాస్టర్ చేసిన అనిల్ రావిపూడి



అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్నది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి,సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్ గా వెంకీ ని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును డ్రిల్ మాస్టర్ గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్ ను చక చక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు ? అనిల్ కాంబో ఎంతటి సంచలనం

## ధైర్యముంటే వేశ్యల దగ్గరకు వెళ్లి

# అలా చేయండి

### నటి ఎస్తేర్ నోరోన్హా కామెంట్స్

టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది నటి ఎస్తేర్ నోరోన్హా. సునీల్ నటించిన భీమవరం బుల్లోడు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. బబ్లీ గా ఉండే ఈ బ్యూటీ తన నటనతో పాటు అందంతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కాకపోతే ఆమె నటించిన సినిమాలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోవడంతో హీరోయిన్ గా ఛాన్స్ లు తగ్గిపోయాయి. దాంతో ఫెడ్ అవుట్ అయ్యింది. ఇంతలోనే సింగర్ నోయల్ ను పెళ్లి చేసుకొని అభిమానులకు షాక్ ఇచ్చింది. సింగర్ నోయల్ ను ఈ అమ్మడు ప్రేమించి పెళ్లి చేసుకుంది. కానీ ఆ వివాహం ఎక్కువ రోజులు నిలవలేదు. ప్రస్తుతం ఎస్తేర్ నోరోన్హా సింగిల్ గా ఉంటుంది. నోయెల్‌తో విడిపోయిన తర్వాత ఈ బ్యూటీ చిన్న చిన్న సినిమాలు చేస్తూ అలరిస్తుంది. అలాగే అందాల ఆరబోతకు హద్దులు చెరిపేస్తూ రొమాంటిక్స్ సీన్స్ లోనూ నటించేందుకు సై అంటుంది. అలాగే 69 సంస్కార్ కాలనీ, రెక్కీ ఆమె సినిమాల్లో రొమాంటిక్స్ సీన్స్ లో ఈ బ్యూటీ రెచ్చిపోయి నటించింది. ఈ చిన్నదాని అందానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. తాజాగా ది వేకెంట్ హౌస్ అనే సినిమాకు దర్శకత్వంతో పాటు నిర్మాతగానూ వ్యవహరిస్తోంది. తాజాగా ఈ బ్యూటీ మాట్లాడుతూ.. సమాజంలో వేశ్యలను చాలా చులకనగా చూస్తుంటారు. వేశ్య వృత్తిలోకి ఎవరూ కావాలని రారు. ఆర్థిక పరిస్థితులు కారణంగా అలా మారుతారు. మగాళ్లు వేశ్యల దగ్గర వెళ్లి.. కోరికలు తీర్చుకోకుండా డబ్బులు ఇచ్చి వచ్చేయొచ్చుగా కానీ అలా చేయరు. వేశ్యలు సమాజంలో ఉన్నారు అంటే వారిని వాడుకునేవారు కూడా ఉన్నారని అర్థం.. మగాళ్లు వాళ్ల దగ్గరకు వెళ్లకపోతే వేశ్యలు ఉండేవారు కాదేమో.. ఈ వ్యవస్థను ప్రోత్సహించేది కూడా మగాళ్లే అంటూ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.




Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..


## ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాన్నిహితంగా మాట్లాడిన ఎమ్మెల్యే పిల్లల అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలపై ఆసక్తి చూపుతూ, ఉపాధ్యాయులతో కలిసి శిక్షణా విధానాలపై సమీక్ష నిర్వహించారు. పిల్లలతో కలిసి ఓ హర్షాతిరేక వాతావరణాన్ని సృష్టించిన ఎమ్మెల్యే, వారందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ తనిఖీలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో వరంగల్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్‌లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఇన్‌స్పెక్టర్ సతీష్, ఆర్ఐ శివ కేశవులతో పాటు ఆర్ ఎస్ ఐ లు మనోజ్, నాగరాజు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా బల్దియా కమిషనర్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం వరంగల్ మున్సిపల్, వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించి పలు అంశాలపై ఇరువురు అధికారులు చర్చించారు.

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా షార్ప్ కిడ్స్ ఫ్రీజోన్ స్కూల్' ప్రారంభం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నంది హిల్స్లో షార్ప్ కిడ్స్ ఫ్రీజోన్ స్కూల్ను బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సబితాఇంద్రా రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది వేయాలన్న సంకల్పంతో ఈ స్కూల్‌ను ఆధునిక పద్ధతుల్లో ప్రారంభించడం హర్షనీయమని ఆమె పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ఇలాంటి పాఠశాలలు ఓ సానుకూల మార్పుకు దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంస్థ నిర్వాహకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలు మరువలేనివి : ఎన్ వి ఎస్ ఎస్

- జర్నలిస్టు మాదిరాజు సురేష్ సేవలను కొనియాడిన నాయకులు.
- జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి చేయాలి ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్
- జర్నలిస్టుకు అండగా ఉంటా : రాగిడి లక్ష్మారెడ్డి




**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో జూన్ 18 :** ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టు మాదిరాజు సురేష్ సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు హాజరయ్యారు. బుధవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సంస్మరణ సభకు ప్రముఖులు హాజరై జర్నలిస్టుగా మాదిరాజు సురేష్ చేసిన సేవలను కొనియాడారు. ఉప్పల్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాదిరాజుసురేష్ చేసిన సేవలను అభినందించారు. నాయకులు మాట్లాడుతూ మాదిరాజు సురేష్ తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉండే జర్నలిస్టు మాదిరాజు సురేష్ మృతిని ఎవరు జీర్ణించుకోలేక పోతున్నారని , ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి మాదిరాజు సురేష్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వము కృషి చేయాలని ఆయన సూచించారు. మాదిరాజు సురేష్ కుటుంబానికి తనవంతుగా ప్రభుత్వంలోని పెద్దలతో చర్చించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. మాదిరాజు సురేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్ట్ మాదిరాజు సురేష్ ఎంతో చురుకుగా ఉండేవాడని కొనియాడారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ నిర్మాణంలో తాను ఎంతో సహకరించాలని, అదేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి మాదిరాజు సురేష్ కూడా ఎంతో చొరవ చూపే వారని గుర్తు చేశారు. మల్కాజ్గిరి పార్లమెంటు బిఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూనే దుర్భరమైన ఆర్థిక పరిస్థితుల్లో తమ జీవనాన్ని నెట్టుకు రావడం బాధ కలిగిస్తుందన్నారు. జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని యావత్ సమాజం కూడా అండగా నిలవాలని కోరారు. జర్నలిస్టు మాదిరాజు సురేష్ కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ జర్నలిస్టులు నిస్వార్థంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతారని పేర్కొన్నారు. అంతకుముందు టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు లు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు నాయకులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని అభినందించారు. జర్నలిస్టులకు అండగా ఉండాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని వారు గుర్తు చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సురేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని, ఆర్థికంగా ఆదుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న వారిలో ఉప్పల్ గ్రామ ప్రముఖుడు బండి నరసింహారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేకర్, మేకల మధుసూదన్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, అన్య బాలకృష్ణ, ఏ. మోహన్ రెడ్డి, పిల్లి నాగరాజు, కొండల్ రెడ్డి, పల్లె నర్సింగరావు, పిట్టల నరేష్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కే జగన్, సుఖ కిరణ్ , నిరంజన్ , పంగ మహేందర్ రెడ్డి, తెలంగాణ సంపత్, సుధాకర్ శెట్టి, చర్ల సుధాకర్ రెడ్డి, సిపిఎం నాయకులు ఎర్రం శ్రీనివాస్, వినోద, ఊర్మిళ వైసిపి నాయకురాలు కల్పన గాయత్రి లు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సునీల్, ఇతర మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

**మీడియా అకాడ నుంచి ఆర్థిక సహాయం : టి యు డబ్ల్యు జే**

ఆకస్మికంగా మృతి చెందిన ప్రజా దర్బార్ పత్రిక రిపోర్టర్ మాదిరాజు సురేష్ జ్ఞాపకార్థం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన సంస్మరణ సభలో జర్నలిస్టులు నివాళులర్పించారు.టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోత వెంకటరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, కార్యదర్శి దొంతుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సురేష్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వ మీడియా అకాడమీ నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని సాధ్యమైనంత త్వరలో వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అతని కుటుంబానికి మీడియా అకాడమి నుంచి ప్రతినెల రూ 3000 పెన్షన్ అందుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని సూచించారు. జర్నలిస్టు సురేష్ సంస్మరణ సభ ను విజయవంతం చేయడంలో కృషిచేసిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులందరినీ టీయూడబ్ల్యూజే నాయకులు అభినందించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి

**ఉమ్మడి పెబ్బేరు మండలం ముఖ్యనాయకులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దిశా నిర్దేశం**



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పెబ్బేరు,శ్రీరంగాపూర్ మండలాల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని,కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని శ్రేణులను ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలను వివరించారు.గ్రామ,గ్రామ నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితుల అడిగి తెలుసుకొని అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు.గ్రామాల నాయకులను, కార్యకర్తలను ఎన్నికల కోసం కార్యోన్ముఖులను చేయాలని ఆదేశించారు. ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలని అన్నారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, మండల అధ్యక్షులు వనం. రాములు, వెంకటస్వామి, కర్రెస్వామి, రంగాపురం. కృష్ణారెడ్డి,పెద్దింటి. వెంకటేష్, దిలీప్ రెడ్డి, జగన్నాథం నాయుడు, పృథ్వీనాథ్, ఎం.రాజశేఖర్, మాధవ్ రెడ్డి, సత్యారెడ్డి,ఎల్లారెడ్డి, యాపర్ల. ఆనంద్, వడ్డే. ఈశ్వర్, గోవిందు నాయుడు, వడ్డే. రమేష్, పరమేశ్ నాయి, చిట్యాల. రాము మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# అభివృద్దే అందరి అజెండా కావాలి-ఎమ్మెల్యే ఆరణి

- ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేపడదాం - మేయర్ డాక్టర్ శిరీష
- అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం - కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే మనందరి అజెండాగా ముందుకు నడుద్దా మని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లకు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన జరగగా కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. నగరంలోని ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్న ప్రకాశం పార్కు, వినాయక సాగర్ నిర్వహణకు కావలసిన నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారు. వర్షాల నేపథ్యంలో నగరంలోని ప్రధాన కాలువల్లో చెత్త, మట్టి తొలగించేందుకు, ఆయా వార్డుల్లో కమిషనర్ పర్యటనలో వచ్చిన సమస్యలు, కార్పొరేటర్ల వినతి మేరకు సి.సి.రోడ్ల ఏర్పాటుకు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి, వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు కాలువల నిర్మాణానికి, అధికారుల అద్దె వాహనాలకు, వీధి దీపాల విభాగంలో ఔట్ సోర్సింగ్ పై పని చేస్తున్న 38 మందికి మూడు వేల రూపాయల వంతున అదనంగా ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం నిధుల కొరకు నగరంలోని బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ స్థలం విక్రయం వాయిదా వేశారు, అలాగే హెల్త్ అసిస్టెంట్ పోస్టుల వ్యవహారం కోర్టులో ఉన్నందున రెండు అంశాలను వాయిదా వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిధుల లేక ఆగిపోయిందని, మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను విక్రయించి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ మేరకు నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ స్థలాన్ని విక్రయించి పెండింగ్ లో ఉన్న నలభై శాతం పనులు పూర్తి చేసి పరిపాలన భవనాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని నిర్ణయించారని ఆయన చెప్పారు. అయితే మున్సిపల్ స్థలం అమ్మకం ప్రతిపాదన సాధ్యాసాధ్యాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై ఓ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ పదిహేను రోజుల్లో నివేదిక సిద్ధం చేశాక మరోసారి కౌన్సిల్ సమావేశమై నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే అభివృద్ధి పనులు చేద్దామని అన్నారు. సి. ఓ.సి. భవనం నిర్మాణానికి కావలసిన నిధుల సేకరణకు స్థలాలు విక్రయించకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టాలని అన్నారు. కమిషనర్.మౌర్య మాట్లాడుతూ నగరంలో అన్ని వార్డుల్లో పర్యటించినప్పుడు వచ్చిన సమస్యలు, కార్పొరేటర్ల వినతుల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు అందరి సహకారంతో ముందుకు వెళదామని అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
19 జూన్ 2025


# రైతు భరోసా పై అసత్య ప్రచారాలు :పాండురంగారెడ్డి

## బిఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డ పాండురంగారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** మిగులు రెవిన్యూ బడ్జెట్ తో వున్న తెలంగాణ రాష్ట్రాని తమ స్వార్ధ ప్రయోజనాలకొరకు,అవినీతి అనాలోచిత అహంకార దోపిడి నిర్ణయాలతో ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాలా తీయించి కుంచిత భావాలతో అసత్య ఆరోపణలతో ప్రజలను నమ్మించి తమ ఉనికిని కాపాడుకోవాలని పేక్ పేడ్ ఆర్టిస్ట్ లతో అవాస్తవాలను ప్రచారం చేయిస్తూ రైతులను రెచ్చగొట్టి లబ్ధిపొందకుండా కుట్రలకు తెరలేపిన ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య నమొద్దు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. బుధవారం విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల ఆర్థిక శ్రేయస్సు కోసం 'రైతు భరోసా' పథకం ద్వారా మరో ముందడుగు వేసింది. మూడు ఎకరాల వరకు భూమి కలిగిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ పథకం నిధులను జమ చేయబడింది ఈ సందర్భంగా రూ. 1,551.89 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులు రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయ రంగంలో స్థిరత్వాన్ని తీసుకొస్తాయి అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16తారీఖున ప్రారంవిన రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో రానున్న 25 తేది వరకు రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కగానే రైతుల ఖాతాల్లో భరోసా నిధులు టింగ్ టింగ్ మంటూ జమవుతున్నాయని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ఒక చరిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్ల పైబడి ఎకరాలకు నిధులు



ప్రజా ప్రభుత్వం జమచేస్తుందని అన్నారు.

# బడంగ్పేట్ కమిషనర్ పై బీజేపీ ఆగ్రహం

## దేశ ప్రధానిని అవమానిస్తున్న బడంగ్పేట్ కమిషనర్ పై బీజేపీ ఆగ్రహం

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని తొలగించడం, బీజేపీ నాయకులు ప్రశ్నించిన తర్వాత మళ్లీ పెట్టడం బాధాకరమని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు."కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు స్వయంగా కమిషనర్ కి ప్రధాని మోదీ చిత్రపటాన్ని అందించాను. తొలుత దాన్ని కార్యాలయంలో పెట్టి, కొంతమంది రాజకీయ నేతల ఒత్తిడికి భయపడి తీసివేయడం అత్యంత నిందనీయం. మళ్లీ మేము ప్రశ్నించినప్పుడు మాత్రమే తిరిగి పెట్టడం వాళ్ల అసలైన స్వభావాన్ని చూపిస్తోంది" అని ఆయన విమర్శించారు.దేశ



ప్రధానిని అవమానించే కమిషనర్ కి పదవిలో ఉండే అర్హత లేదు. ఇది ఫోటో విషయం కాదు ఇది దేశ గౌరవానికి తూట్లు పొడిచే చర్యగా ఆయన పేర్కొన్నారు. బీజేపీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల గౌరవాన్ని దూషించే ఈ తీరును ఎంతమాత్రం సహించదని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

# అనుమతులు లేని పాఠాశాలలకు నోటీసులు

- అధిక ఫీజులు తీసుకుంటే చర్యలు తప్పవు
- నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, నోట్ బుక్స్ అమ్మితే చర్యలు తప్పవు
- విలేకరులతో సమావేశంలో ఎంఈఓ బాలు నాయక్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :**పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా, నిర్వహిస్తున్న ఐదు ప్రయివేటు పాఠశాలపై పిర్యాదు అందగా, వాటిపై ఆ పాఠశాలలకు నోటీసులు అందజేసినట్లు ఎంఈఓ బాలు నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా, నిర్వహిస్తున్న ఐదు ప్రయివేటు పాఠశాలపై పిర్యాదు అందగా, వాటిపై ఆ పాఠశాలలకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. సోమవారం వరకు వారికి అవకాశం కల్పించామని, లేని పక్షంలో ఆ పాఠశాలలను ప్రభుత్వ నిబంధనల మేరకు సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, నాట్ బుక్స్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల ఫీజ్ ల వివరాలు, స్టాఫ్ వివరాలు నోటీస్ బోర్డ్ లో ఉంచాలని, ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తే,



ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ దేవరపల్లి.వెంకటేశ్వర రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరుపున మేము విన్నమించేది హెచ్చరించేది ఏమనగా మా మహేశ్వరం మండలం లోని రైతుబందుకు అర్హలైన రైతుల మొత్తం 13,470 మంది గాను వ్యవసాయ యోగ్యమైన భూమి 19,817 ఎకరాల భూమి కలదు. గత ప్రభూత్వం ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా అంటే ఖరీఫ్, రవీ పంటలకు గాను క్రమం తప్పకుండా ఎకరానికి రూ 5,000/- చొప్పున రైతుల ఖాతాలో జమచేయడం జరిగింది. కాని ఈ ప్రభత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి ఏ ఒక్క రైతుకు రైతుబందు ఇచ్చిన పాపాన పోలేదు. మరియు ఎలాంటి ఆంక్షలు లేకుండ మొత్తం రైతులకు రైతుబందు ఇస్తానని ప్రగల్బాలు పలికి మా యొక్క మహేశ్వరం మండలాన్ని మినహాయిస్తూ పథకాన్ని కొనసాగిస్తామని చెప్పడం హస్యాస్పందంగా ఉంది. ఈ పభూత్వం రైతు వ్యతిరేక విదానాలను కొనసాగిస్తే రెతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ నాయకులను, కార్యకర్తలను అధికారులను గ్రామాలలో తిరుగ నివ్వబోమని హెచ్చరిస్తూ మహేశ్వరం మండలం లోని మొత్తం 13.470 మంది రైతుల ఖాతాలకు గాను,19,817 ఎకరాలకు రైతుబందు వేసేవరకు యావత్



మహేశ్వరం మండల రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ఉంటామని ఒకవేళ మీరు ఇలాంటి రైతు వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభూత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ పథకం ద్వారా కేవలం మహేశ్వరం మండల రైతులకు వందల కోట్ల రూపాయలు బకాయి పడ్డారు. ఈ రోజున రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తూ ఈ రోజు మొదలుకొని రెండు రోజలలలో రైతుబందు మొత్తాన్ని రైతుల ఖాతాలో వేయని మెడల వ్యవసాయ కార్యాలయాన్ని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మహేశ్వరం రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము. కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ దేవరపల్లి.వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్.రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల.చెంద్రయ్య ముదిరాజ్, పోతర్ల,అంబయ్య, స్వర్ణగంటి.ఆనందం, మునగపాటి. నవీన్, కొత్తపల్లి. దేవరం, దేవుల నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని.ప్రభాకర్, మాజీ సర్పంచులు కొర్పోల్ ప్రభాకర్ రెడ్డి, బండారి.పాండు, సిల్వా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు.కృష్ణ యాదవ్, శివ, బొల్లు శ్రీశైలం, వంగూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

# ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా చర్యలు

## నిబంధనలు అతిక్రమించిన భవనాన్ని పడగొట్టిన ప్లానింగ్ అధికారులు.

నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)

నిబంధనలు అతిక్రమించి అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని బుధవారం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పడగొట్టారు. నగరంలోని ఎర్రమిట్ట రాయల్ నగర్ నందు 30 అంకణాల స్థలంలో నిబంధనల కు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాన్ని కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు డీసీపీ ఖాన్ ఆధ్వర్యంలో ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నిర్మాణాలను తొలగించారు. మూడు అంతస్తుల కు అనుమతి ఉండగా అదనంగా రెండు అంతస్తులు నిర్మించడంతో అదనపు నిర్మాణాలను బుధవారం తొలగించటం ప్రారంభించారు. గురువారం సాయంత్రానికి మూడు అంతస్తులను తొలగిస్తామని అధికారులు తెలిపారు. నగరంలో అనుమతి , ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మూర్తి, ప్లానింగ్ సెక్రటరీ తదితరులు ఉన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యేనీ మర్యాదపూర్వకంగా కలిసిన తహసీల్దార్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కృష్ణ చైతన్య కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందచేశారు.

# రైతులకు బేడీల ఘటన..సర్కార్ సీరియస్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల: - జోగులాంబ గద్వాల్ జిల్లా లోని ధన్వాడ రైతులకు సంకెళ్ళు వేసిన ఘటనపై సర్కార్ సీరియస్ అయింది. రైతులకు సంకెళ్ళు వేసి కోర్టుకు తీసుకు వెళ్లడంపై ముగ్గురు పోలీసులను సస్పెండ్ Police Suspension చేసింది. జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన రైతులను నేడు పోలీసులు సంకెళ్లతో మహబూబ్నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు తీసుకు వెళ్లారు. ఈ ఘటనపై రాజకీయ విమర్శలు రావడంతో తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా స్పందించి.. రాజోలి సబ్-ఇన్స్పెక్టర్(ఎస్ఐ) రాజేష్ కుమార్తో సహా ఇద్దరు అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్లు (ఏఎస్ఐలు) రామకృష్ణ, శ్రీనివాస్లపై సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది రైతుల చేతులకు బేడీలు వేయడం అమానవీయ చర్యగా, రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ప్రభుత్వం భావించింది. ఈ ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ తొట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# పెండింగ్ బకాయిలు చెల్లించాలి

## ఎమ్మార్పీఎస్ గద్వాల్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశురాంబి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** దళిత, గిరిజన పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఏటా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని MRPS గద్వాల్ జిల్లా కో కాన్వినర్ గంజిపేట పరుశురాం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే (2023-24, 2024-25) ఆయా పాఠశాలలకు ఫీజు కింద రూ.154 కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించ కపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసికొని పెండింగ్ లొ ఉన్న బకాయిలాను త్వరగా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో MRPS గట్టు మండలం అధ్యక్షుడు బలిగేరి ఏసన్న మాదిగ, MRPS జిల్లా నాయకులు వినోద్ మాదిగ, బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మా పాఠశాల మా ఊరిలోనే ఉండాలి

## తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు పాఠశాల ఎదుట నిరసన



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని ప్రసన్న వెంకటేశ్వర పురంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను మోడల్ స్కూల్ పేరుతో వేరే గ్రామానికి తరలించడానికి వ్యతిరేకంగా పాఠశాల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు మా గ్రామంలో ఉన్న పాఠశాల మా గ్రామంలోనే ఉండాలని కోరుతూ పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల 1972 వ సంవత్సరంలో స్థాపించారని ఈ విద్యాలయంలో ఎంతో మంది చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగారని విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు అలాంటి పాఠశాలను మా గ్రామం నుండి దూరం చేయడం సమంజసం కాదని ఇప్పటికీ ఈ పాఠశాలలో45 మంది విద్యార్థులు చదువుతున్నారని ఆరు గ్రామాలకు పంచాయతీ ప్రధాన కార్యాలయం నడిబొడ్డున ఉందని దీంతో ప్రతి గ్రామంలో ఉన్న చిన్నారులు ఇక్కడ చదువుకోవడానికి వేస్తున్నారని తెలిపారు ఏదో కుట్రపూరితంగా వేరే గ్రామానికిపాఠశాలను తరలించడం సరికాదని సంబంధిత విద్యాధికారులు స్పందించి ఈ పాఠశాలను మా గ్రామంలోనే ఉంచాలని డిమాండ్ చేశారు అలా చేయకపోతే విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

11 గురువారం 19 జూన్ 2025


## గుడి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన్న పడాల కుటుంబం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ వాడ వాటర్ ట్యాంక్ సమీపంలో పురాతనమైన విగ్రహాలు గత కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురై వాటిని ఎవరు పట్టించుకోకపోవడంతో ఈ విషయం స్థానిక విశ్వహిందూ పరిషత్ నాయకుల దృష్టికి రావడంతో అట్టి విషయమై ఆస్థలానికి స్థానిక పెద్ద మనుషులతో కలిసి వెళ్లి పరిశీలించి అక్కడ ఉన్న విగ్రహాలలో మహిషాసుర మర్దిని దుర్గాదేవి అమ్మవారు ప్రత్యేకమైన శైలిలో చెక్కబడి ఉండటంతో ఆ విగ్రహాలు కనీసం వంద సంవత్సరాల పైబడి చరిత్ర ఉండొచ్చునని అన్నారు.ఈ విగ్రహాలు బయటపడ్డ ప్రాంతంలో గుడి నిర్మాణానికి అవసరమైనంత స్థలాన్ని భక్తితో ఇవ్వడానికి స్థల యజమాని పడాల రాజన్న జేయవ్వ వారి కుమారులు పడాల తిరుపతి , పడాల సుదర్శన్ ముందుకు వచ్చారు. ఈ నెలలో అమ్మవారికి బోనాలు ఘనంగా నిర్వహించి గుడి నిర్మాణానికి గ్రామంలోని అన్ని కులాల వారిని కలుపుకుంటూ ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి అవాంచకాలు జరగకుండా రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేదలకు అందిస్తున్న 6 వందల స్క్వేర్ ఫీట్లు లోపు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది ఇందుకుగాను లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు సంతోషం వ్యక్తం చేస్తూ జోరుగా నిర్మాణం చేపడుతున్నారు ముగ్గు పోసిన నాటినుండి బేస్మెంట్ కట్టే వరకు ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అనంతరం మళ్లీ గోడల దశలో లక్ష రూపాయలు అనంతరం స్లాబ్ దశలో రెండు లక్షలు ప్లాస్టర్ కు లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చెప్పడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలో బుధవారం రోజున ముగ్గు పోయడం జరిగింది గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకున్నదని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ విజయ్ మరియు కాంగ్రెస్ నాయకులు ఎడమల వెంకటేశ్వర్ల రెడ్డి చెర్ల గంగయ్య బొంకంటి తిరుపతి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**నేటిసాక్షి, నల్లగొండ :** ఎన్ రిచ్ బి.ఈ.డి ప్రైవేట్ కళాశాల అధ్యాపకులు పుట్ట వీరు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. కుటుంబ పెద్దదిక్కు ను కోల్పోవడం చేత, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి భారంగా మారిన నేపథ్యంలో సమాచారం అందుకున్న తోటి అధ్యాపకులు, 22-24 బ్యాచ్ విద్యార్థులు కలిసి పిల్లల చదువు కోసం రూ.65వేలు ఆర్థిక సహాయాన్ని నల్లగొండ లోని వారి నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారి కుటుంబానికి ధైర్యం చేప్పి, భవిష్యత్తు లో కూడ అండగా అంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కడారి ప్రవీణ్ కుమార్, తోటకూర పెద్ది రాజు, గొల్లపూడి బలత రాజు, ఆర్కపల్లి సత్య నారాయణ పాల్గొన్నారు.

## డా, పి. జితేందర్ కు సన్మానం



**నేటిసాక్షి, కొడిమ్యాల :** జూన్ 18 బుధవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ డాక్టర్ డా,, పి.జితేంధర్ ఎంబిబిఎస్ ఎమ్మెస్. పది సంవత్సరాలుగా చేస్తున్న వైద్య సేవలో అరువెయిల ఆపరేషన్లు సక్సెస్ పుల్ చేసి ఎంతోమంది పేషెంట్లు కు సేవలందించిన సందర్భంగా సుమన్ టీవీ వారు గుర్తించి బెస్ట్ డాక్టర్ అవార్డు ఇచ్చిన సందర్భంగా కొడిమ్యా లో ఐజేయు, టి డబ్ల్యూ జే. మండల శాఖ యూనియన్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ పర్లపెల్లి జలంధర్, సభ్యులు ఆధ్వర్యంలో డాక్టర్ పి. జితేందర్ శాలువాతో సన్మానం తదుపరి అంబేద్కర్ సంఘం నాయకులు. సన్మాన కార్యక్రమం చేశారు.

# ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టాలి



### సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన నాయకులు

**నేటిసాక్షి,మిర్యాలగూడ :** పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి ప్రైవేటు పాఠశాల యాజమాన్యం విద్య హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘన పాల్పడుతూ 25% సీట్లు ఉచితంగా పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వాల్సి ఉన్నప్పటికిని ఇవ్వకుండా, మరియు స్కూలు లోనే పుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్, షూస్, బెల్టు, టై లు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా అడ్మిషన్ ఫీజు ఒక్కొక్క విద్యార్థికి సుమారు రూ. 5వేలు నుండి రూ.10వేల వరకు వసూలు చేస్తూ, పేద విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నర్సరీ పిల్లవానికి రూ.50 ఫీజులు సంవత్సరానికి, ఒకటవ తరగతి విద్యార్థికి సుమారు రూ.1లక్ష వసూలు చేస్తూ, పేద విద్యార్థుల తల్లిదండ్రులను జలగలా పట్టి పీడిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిద్ర అవస్థలో ఉంటున్నారని ఆరోపించారు. వెంటనే సబ్ కలెక్టర్, విద్య శాఖ స్పందించి, తరగతుల వారీగా విద్యార్థులకు తీసుకోవాల్సిన ఫీజుల వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటీస్ బోర్డులో పెట్టించి, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావురి రవీందర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, రాజు, నరేష్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**నేటి సాక్షి-జగిత్యాల :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులలంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలని అన్నారు. బుధవారం జగిత్యాలలోని దేవి గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. జర్నలిస్టులలో ఐక్యత లోపం ఉందని, ఐఎంఏ లాగా జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జడ్పీ మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ తాజా మాజీ ఛైర్ పర్సన్ అలవాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం, మాజీ జెడ్పీటీసీ మహేష్, బీఆర్ఎస్ నాయకురాలు అనురాధ, సింగిల్ విండో ఛైర్మన్ మహిపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నక్క విజయ్ కుమార్, డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్లా శ్యామ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా జరిగిన ఈ మహాసభలో పలువురు సీనియర్ జర్నలిస్టులను శాలువా, మెమొంటోతో సత్కరించారు. అనంతరం ఫెడరేషన్ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. అంతకు ముందు ఇటీవల మరణించిన పలువురు జర్నలిస్టులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**
**- అధ్యక్షుడుగా సంజీవరాజు, కార్యదర్శిగా రవీందర్ రావు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ద్యావర సంజీవ రాజు (సూర్య స్టాఫ్ రిపోర్టర్), కార్యదర్శిగా మేన్నేని రవీందర్రావు (మనం స్టాఫ్ రిపోర్టర్), కోశాధికారిగా ఎం. శ్రీనివాసరావు (నినాదం), ఉపాధ్యక్షులుగా రాగం రమేష్ (నేటి కీసరి స్టాఫ్ రిపోర్టర్), పిప్పరి శ్రీనివాస్ (9 న్యూస్ ), ఉత్తమ్ మహేష్ (సూర్య), కాసం శ్రీనివాస్ రెడ్డి (ప్రజా క్రాంతి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆముద లింగారెడ్డి (పృధ్వీ న్యూస్), సంయుక్త కార్యదర్శిలుగా బెజ్జారపు అన్వేష్ (ఆంధ్రప్రభ మెట్పల్లి), దూడ జీవన్ (దిశ), ముత్తినేని శ్రీనివాస్ (ఆదాబ్ హైదరాబాద్), అనంతుల కాంతారావు (తెలంగాణ శక్తి), కార్యవర్గ సభ్యులుగా వేముల కృష్ణ కుమార్ (అన్వేషణ), చింత గంగాధర్ (మెట్రో ఈవినింగ్), మాకు రాజలింగం (నేటి కేసరి), చింత రోజా (చట్టం), బోర గళ్ళ లావణ్య (ప్రజా పక్షం), ముల్క రాజేశం (నేటి వార్త), మహమ్మద్ కిజర్ (ఆంధ్రప్రభ కోరుట్ల), కొప్పుల శ్రీధర్(క్రైమ్ న్యూస్), భూమి వేణుమాధవ్ (ప్రజా సాక్షి), ఎండి ఆజం (ప్రజా తెలంగాణ), గొపడి నరేంద్ర రావు (ప్రజా సాక్షి), సిరిపురం శ్రీనివాస్ (పృధ్వి న్యూస్), ఎర్రం చందన్ కుమార్ (స్టార్ నైన్ న్యూస్), అట్ల నగేష్ (ప్రజా జ్యోతి), గుగ్గిల సత్యనారాయణ (మెట్రో ఈవినింగ్), ఎస్. ప్రవీణ్ కుమార్ (నేటి ఉదయం), జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా నల్లాల జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బలిజ రాజారెడ్డి (కోరుట్ల), అన్నం కిషన్ రెడ్డి (జగిత్యాల), రేణికుంట శ్రీనివాస్ (జగిత్యాల) తదితరులు ఎన్నికయ్యారు.

# గ్రామాలలో ఎమ్మార్పీఎస్ పండుగ వాతావరణం

### మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సభలు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంమండలం అమీర్ పేట్ గ్రామం మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం అకెనపల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ సభ అధ్యక్షత వహించగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా కో-ఇంచార్జి చెడుపల్లి రఘువరన్ మాదిగలి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో MRPS జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియ జేసిందని , మందకృష్ణ మాదిగ గారితో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు. భవిష్యత్తులో మా జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను పూజా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ చాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది

**అమీర్పేట్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ**

**అధ్యక్షులు** :: ఎర్ర తొంట సంతోష్ సెల్ :9966109643 ఉపాధ్యక్షులు :: కర్రే యాదగిరి సెల్: 9347952090 ప్రధాన కార్యదర్శి :: మంచినీళ్ల హనుమంతు సెల్:9848284104 కార్యదర్శి :: కల్వకోత దినేష్ ఎంఎస్ఎఫ్ విద్యార్థి గ్రామ కమిట అధ్యక్షులు:: గజ్జల పవన్ కుమార్ సెల్ 9133257308 ఉపాధ్యక్షులు :: నింగోల కిరణ్ కుమార్ సెల్ : 9912309424 ప్రధాన కార్యదర్శి :: నల్ల సంపత్ సెల్ : 6301676799 ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల ఎం ఎస్ పి అధ్యక్షులు ఎర్ర కృష్ణ , మాజీ మండల అధ్యక్షులు తొంట జంగన్న, ఎర్ర నవీన్ కుమార్,తొంట నరసింహ,ఎర్ర చంద్రమోహన్,ఐతవాద రాజు, ఎర్ర రాజేష్., కర్రే నరసింహఎర్ర సురేష్,గజ్జల శ్రీనివాస్.,కుమార్. ఆంజనేయులు. భుజంగం. దావీదు. కుల పెద్దలు మాదిగ విద్యార్థులు పాల్గొట. రాగల్ల ఉపేందర్ మాదిగ( ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) రంగారెడ్డి జిల్లా ఇంచార్జి చెడిపెల్లి రఘువరన్ మాదిగ ( ఎమ్ఎస్ఎఫ్రాష్ట్రకార్యదర్శి) రంగారెడ్డి జిల్లా సి ఓ - ఇంచార్జి

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
19 జూన్ 2025


# బాధితులకు ఎల్ఓసి లు అందజేసిన ఎమ్మెల్యే తూడి

**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘరెడ్డి వనపర్తి నియోజక వర్గం లోని పలువురు ఆరోగ్య బాధితులకు ఎల్ఓసి అందజేశారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వలన సరైన వైద్యం చేయించు కోలేకపోతున్నామని తమకు ప్రభుత్వపరమైన ఎల్ఓసి ని మంజూరు చేయించి తమ వైద్యానికి సహకరించాలని బాధితులు ఎమ్మెల్యేను కోరడంతో అందుకు సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే వారికి ప్రభుత్వం తరఫున ఎల్ఓసి లను మంజూరు చేయించారు. మంజూ రైన ఎల్ఓసి లను బుధవారం హైదరాబాదు లోని తన కార్యాలయం లో ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. 1. వనపర్తి పట్టణం ఐదో వార్డ్ ఒష్యతాండకు చెందిన నిఖిలకు రూ. 2లక్షల 50 వేల విలువగల ఎల్ఓసీని అందజేశారు. 2 పెబ్బేరు మండలం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన రాచూరి బాలకృష్ణకు 2లక్షల 50 వేల విలువగల ఎల్ఓసి అందజేశారు. ఖిల్లా ఘనపురం తండాకు చెందిన ఇస్లావత్ లాలి కి 75 వేల రూపాయల విలువగల ఎల్ఓసి ని అందజేశారు. ఎల్ఓసి లను అందుకున్న బాధితులు తమకు తమ వైద్యానికి పూర్తిస్థాయిలో సహకరించిన ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోండి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడిపెల్లి రవి

**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో బుచ్చంపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు కాటూరు నాగయ్య జంగం భానుచందర్ ఎడ్ల నరేష్ పల్లె శోభన్. అను నలుగురు కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ సీతక్క పేరు వాడుకుంటూ అక్క కుమారుడు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సూర్య పేరు వాడుకుంటూ.. వారితో దిగిన ఫోటోలు అమాయకులకు చూపిస్తూ.. మాకు అక్కకు దగ్గర మేము చెప్పింది చేస్తదని ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని. యువ వికాసంలో లోన్ ఇప్పిస్తామని డబ్బులు వసూలు వసూళ్లు చేస్తున్నారు కొందరికాడా వసూలు చేశారు కానీ మంగళవారం వచ్చిన వీడియో చూసాక వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వచ్చి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరిస్తారని వాస్తవం అధిష్టానికి మండల అధ్యక్షునికి మండల ప్రజలకు చెపుతున్న వాస్తవం నాపేరు పగిడిపల్లి రవిని నేను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకున్ని పైగా వారే. మీటింగ్లు పెట్టి ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని పార్టీ ముఖ్య నాయకులను గ్రామ పేరును కాంగ్రెస్ పార్టీని చెడగొడుతున్నారు. వాస్తవంగా డబ్బులు తీసుకుంటే బయట పెట్టమని చాలెంజులు విసురుతున్నారు. నేను మీతో చెప్పిది ఏమనగా. స్వయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన నా దగ్గరే కూడా యువ వికాసం ఇస్తామని పదివేల రూపాయలను కాటూరు నాగయ్య అడిగారు అడిగింది. వాస్తవము. నేను మొదటగా ఐదు వేల రూపాయలు ఫోన్ పే ద్వారా అందజేసింది. వాస్తవం. కాటురు నాగయ్య ఎడ్ల నరేష్ భానుచందర్ శోభన్ బాబు అధ్యక్షుని వివిధ హోదాలో ఉండి కార్యకర్త నైన నా వద్దనే ఈ విధంగా అడిగి పేపర్లలో దొంగే దొంగలు అన్నట్టుగా పేపర్లో వాస్తవములు ఉంటే బయట పెట్టమని ప్రకటనలు ఇస్తున్నారు. అందువలన నేను బయట పెట్టకు తప్పడం లేదు. బుచ్చంపేటలో ఎవ్వరిని అడిగిన చెబుతారు అందరికడా ఉన్నాయి ఇట్టి విషయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య వీరిపై చర్య తీసుకోకపోతే రానున్న స్థానిక ఎన్నికలలో బుచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్తి పరాభవము తప్పదు కావున వెంటనే వీరిపై చర్య తీసుకుని కాంగ్రెస్ పార్టీని నాయకుల మనోభావాలను కాపాడి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పార్టీ విజయం సాధించుటకు సహకరిస్తారని కోరుతున్నాను.



# కార్పొరేట్ దోపిడీకి అండగా విద్యాశాఖ అధికారులు.!

- పాఠశాలలోనే యదేచ్ఛగా పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు
- విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** చదువుల పేరుతో అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలను బిసి పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు.లక్షలు వసూలు చేస్తున్న ఫీజుల





గురించి విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోనే పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టై బెల్టులు అమ్ముతున్నారని తెలిసి స్టోర్ రూమును సందర్శించగా వాస్తవంగానే స్టోర్ రూములో స్కూల్ యూనిఫామ్, టై, బెల్టులు ఉండటాన్ని గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేసి, పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువును అక్కున చేర్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంటే, మరో పక్క నారాయణ, చైతన్య లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు పేద ప్రజలకు విద్యను దూరం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా పుస్తకాలు, విద్యార్థుల యూనిఫాం, టై, బెల్టులు అమ్ముతున్నారని, సమాచారం విద్యాశాఖ అధికారులకు తెలిపినా ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు నారాయణ పాఠశాల నుంచి ఎంత ముడుపులు తీసుకున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. నిజాయితీ నిబద్ధత కలిగిన అధికారులకు బిసి పొలిటికల్ జేఏసీ ఎప్పటికీ అండగా ఉంటుందని, అదేవిధంగా అవినీతి అధికారుల భరతం పట్టేందుకు కూడా ఏమాత్రం వెనకాడబోమని హెచ్చరించారు.తక్షణమే కార్పొరేట్ పాఠశాలను సీజ్ చేయాలని, లేదంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.రాచాల ఆగ్రహంతో ఎట్టకేలకు స్కూల్ యూనిఫాం నిలువ ఉంచిన గదిని విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు గుర్రం రాఘవేందర్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# ఎడ్యుకేషన్ డైరెక్టర్ ని కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకుడు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య ని కలిసిన టువంటి తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం (టిఎస్-ఎస్ఓ) రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ తెలంగాణలో ప్రవేట్ విద్యను వ్యాపారంగా చేస్తున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని . మరియు విద్యా హక్కు చట్ట ప్రకారం పాఠశాలల ముందు ఉన్నటువంటి టెక్నో టాలెంట్ గ్రామర్ వీటిని వెంటనే తొలగించాలని విద్యాహక్కు చట్టం సెక్షన్ 17 ప్రకారం బాలలను శారీరకంగా మానసికంగా ఇబ్బంది పెట్టకూడదని చెబుతున్న ఆదివారం స్కూలు నడుపుతున్న మండల ఎంఈఓ మరియు డీఈఓ గార్లకు చెప్పిన లాభం లేకపోయింది .పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రి మేరకు విద్యార్థి సంఘం అనేకసార్లు రెడ్ హ్యాండెడ్ గా ఎంఈఓ లకు బుక్స్ అమ్ముతున్నటువంటి స్థలం చూపించడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి డీఈఓ గార్లకు కూడా అనేకమార్లు విన్నవించుకోవడం కూడా జరిగింది చూసి చూడనట్లు వివరిస్తున్నటువంటి పరిస్థితిమధ్యతరగతి కుటుంబాల యొక్క ఆశలను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయల దోపిడీ చేస్తున్నటువంటి ప్రైవేట్ వ్యవస్థను కట్టడి చేయాల్సిందిగా మరియుహైదరాబాద్ జిల్లా రంగారెడ్డి వనపర్తి మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ యొక్క విద్యాసంస్థలు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా మధ్యతరగతి కుటుంబాల నుంచి లక్షల రూపాయలను



స్పెషల్ క్లాస్ లని దోచుకున్నటువంటి పరిస్థితి తమరు ఇప్పటికైనా మధ్యతరగతి కుటుంబాల యొక్క పిల్లల మీద దయ ఉంచి డీఈఓ గార్లకు చాలా స్పష్టమైనటువంటి ప్రైవేట్ స్కూళ్ల పట్ల ఆదేశాలు ఇవ్వగలరని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ కోరుతుంది యాదగిరి లక్ష్మణ్

# ఆగిపోయిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

## బేగంపేట్ గ్రామస్తుల డిమాండ్



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలం బేగంపేట్ గ్రామంలోని రహదారి పనులు మధ్యలోనే నిలిచిపోయినట్లు ఆరోపిస్తూ ఉమ్మడి బెజ్జంకి మండల మాజీ ఎంపీపీ చింతలపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ వరకు 2023లో చేపట్టిన రహదారి నిర్మాణం గూడెం వరకు పూర్తయ్యిందని, కానీ బేగంపేట వరకు తారు రోడ్డును వేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారి పై కేవలం కంకర వేసి పనులు నిలిపి వేశారని, తారు వేయకపోవడంతో వాహనదారులు, విద్యార్థులు, ప్రయాణికులు దుమ్ము ధూళితో బాధపడుతున్నారని, అధికారంలో ఉన్న నాయకులారా రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించకపోతే 15 రోజుల లోపు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చింతలపల్లి సంజీవరెడ్డి, ఏల శేఖర్ బాబు, మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి,నరేష్, శ్రీనివాసు, సంపత్, రవి, వెంకట్, మల్లయ్య, కనకయ్య, మధు, చంద్రం, లింగయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థి ప్రతిభ అవార్డులు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 18 :** నారాయణపేట లో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా బహుమతి పురస్కారాలు ఇవ్వడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థి కే మనీషా మరియు హారిక హారిక కు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యా యురాలు భారతి కి శాలువతో మరియు విద్యార్థుల కు మెమొంటో ప్రశంసా పత్రము మెడల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి టి ఎస్ జిల్లా అధ్యక్షుడు కే జనార్ధన్ రెడ్డి వెంకట్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలు

## పేటఎస్సై వెంకటేశ్వర్లు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 18 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో దొంగతనాల నివారణకు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోనీ బ్యాంకులు, ATM వద్ద, బస్టాండ్ లో, ప్రధాన రద్దీ గల చౌరస్తాలలో ఫింగర్ ప్రింట్ డివైస్ తో పోలీస్ కానిస్టేబుల్స్ రవికుమార్, హనుమంతు లుఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తమ విలువైన బంగారు వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని మరియు బ్యాంకుల వద్ద, ఎటిఎం ల దగ్గర లావాదేవీలు జరపడానికి వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. మీకు ఎవరైనా తెలియని అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలు వినరాదని, తినుబండారాలు ఇచ్చిన తీసుకోరాదని ముఖ్యంగా డబ్బులు డ్రా చేసుకొని వెళ్లే సమయంలో నిర్లక్ష్యం వహించరాదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

# ఏసీపి నరసింహా రావుని కలిసిన పాత్రికేయులు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ ఏసీపిగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న నరసింహారావు ని హనుమకొండ పాత్రికేయులు కుక్కల రాజు, కొడపాక శ్రీకాంత్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. హన్మకొండ పట్టణంలో శాంతి భద్రతల గురించి చర్చించారు. ఏసీపీ ని కలిసిన వారిలో ప్రజాపక్షం క్రైమ్ హనుమకొండ న్యూస్ రిపోర్టర్ కుక్కల రాజు, మన వార్త దినపత్రిక హనుమకొండ రిపోర్టర్ కొడేపాక శ్రీకాంత్, సంద్ర పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా హసన్ పర్తి గ్రామ శివారు రైతు వేదికలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్న హన్మకొండ ఆర్ డి ఓ రమేష్ రాథోడ్ తహసిల్దార్ చల్లా ప్రసాద్ డిప్యూటీ తాహసిల్దార్ రహీం పాషా మండల రెవెన్యూ అధికారులు ఫజిల్ కుమార స్వామి రాజేంద్ర ప్రసాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాజీ వరంగల్ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ ఎల్ఐసి వెంకన్న దేవస్థాన మాజీ చైర్మన్ బస్కురి శ్రీనివాస్ ఆరెల్లి వెంకటస్వామి జన్ను రవీందర్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్ల కిరణ్ మాజీ డైరెక్టర్లు వేల్పుల సదానందం యూత్ అధ్యక్షులు తాళ్ల మధు కొండమిది సంతోష్ మాజీ సర్పంచి చిర్ర తిరుపతి రైతులు నన్నుమ్ శెట్టి స్వామి మారేపల్లి రామచంద్రారెడ్డి పర్ష సతీష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి పనులను పర్యవేక్షించిన మంత్రి వాకిటి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 18 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో 150 పడకల ఆసుపత్రి పనులను పర్యవేక్షించిన తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక పాడి పరిశ్రమ మత్స్య క్రీడలు మరియు య-ువజనుల శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సుమారు 55 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నూతన 150 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి ఆసుపత్రి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా శరవేగంగా పనులు జరగాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ను ఆదేశించిన మంత్రివర్యులు ఇట్టి కార్యక్రమంలో గౌరవ మంత్రి గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, లక్ష్మారెడ్డి ,కోళ్ల వెంకటేష్, గడ్డంపల్లి హనుమంతు, ఆనంద్ గౌడ్, రాయ్ కోడ్ ఆనంద్ ,లక్ష్మణ్ సింగ్, బోయ వెంకటేష్ ,అడ్వకేట్ శ్రీనివాస్, వాకిటి శ్యామ్, గద్వాల్ రవి, నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, నీలప్ప ముదిరాజ్, శివరాంరెడ్డి, దండు రాము తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఈ నెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఈనెల 24, 21వ తేదీలలో ఓ సిటీ స్టేడియం నందు నిర్వహించ బోతున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ కు ఈ నెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో చేపట్ట వలసిన బాధ్యతలను, పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగాకు సంబంధించిన పోస్టర్, జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డివై ఎస్ ఓ సత్యవాణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, పురావస్తు శాఖ కంజర్వేషన్ అసిస్టెంట్ నవీన్, ఎన్ వై కె కో..ఆర్డినేటర్ అన్వేష్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, జిల్లాకు సంబంధించిన సీనియర్ యోగ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.




# గిరిప్రదక్షిణ హనుమాన్ సేవ సమితి నోట్ బుక్స్ పంపిణీ

## కొండగట్టు గిరిప్రదక్షిణ హనుమాన్ సేవ సమితి నోట్ బుక్స్ పంపిణీ

**నేటి సాక్షి. కొడిమ్యాల జూన్ 18:** బుధవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని. కొడిమ్యాల, తిరుమలాపూర్ , నాచుపల్లి, రాంసాగర్, డబ్బు తిమ్మాయపల్లి, సంద్రాళ్లపల్లె ,గ్రామాలలో బుధవారం కొండగట్టు గిరి గిరిప్రదర్శన హనుమాన్ సేవా సమితి సభ్యులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు నేటి విద్యార్థులు భావితరాలకు పునాదులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గిరి ప్రదర్శన వ్యవస్థాపకులు సురేష్ ఆత్మారావు మహారాజ్ సూచనల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పైడిపల్లి సతీష్ రావు, అబిడి శ్రీనివాస్ రెడ్డి ,చెన్న దేవేందర్ , కంచర్ల గంగా చారి ,బల్ల చిన్న అంజయ్య కొండూరి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** బుధవారం ధరూర్ మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ నందు సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం ఆహారం నాణ్యతతో ఉండాలని మరియు శుచి శుభ్రంతో ఉండాలని మరియు ఎటువంటి అపరిశుభ్ర వాతావరణంలో వండకుండా మంచిగా చేయాలని అలాగే సోమవారం నుండి శనివారం వరకు గల మెనూ ఖచ్చితంగా పాటించాలని వంట కార్మికులకు సూచన చేశారు . అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ సిలిండర్లను పరిశీలించారు అలాగే మధ్యాహ్న భోజనం మెనూ చార్ట్ ను కూడా పరిశీలించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రతాపరెడ్డి కూడా పాల్గొన్నారు.



# అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



**నేటి సాక్షి, ఎండపల్లి:** అప్పుల బాధతో యువకుడు ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన కథనం ప్రకారం చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక సుధాకర్ తండ్రి శంకరయ్య (28) అను యువకుడు స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించే వాడు కాగా అతడికి రెండు నెలల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో మూడు లక్షల అప్పు కావడంతో పాటు గతంలో వ్యవసాయ భూమి కొనుగోలు చేయగా మొత్తంగా రూ.8 లక్షల వరకు అప్పుతో భారం అయ్యింది. దీంతో తనకున్న అప్పులు ఎలా తీర్చాలని తరుచూ బాధపడుతున్న క్రమంలో బుధవారం తెల్లవారుజామున తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు ధర్మారం లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యుల సూచన మేరకు జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా అప్పటికి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి పత్తిపాక శంకరయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ వెల్లడించారు.

# కళ్యాణలక్ష్మి, మరియు సీఎంఆర్ చెక్కులపంపిణీ



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం 10,712,412/- ఒక కోటి ఏడు లక్షల పన్నెండు వేళ నాలుగు వందల పన్నెండు రూపాయల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కలతో పాటు పట్టణ మరియు కోరుట్ల మండలానికి చెందిన 1,054,000/- పది లక్షల యాభై నాలుగు వేళ రూపాయల విలువగల 37 సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన పలువురికి జైలు శిక్ష, జరిమానా



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన పలువురికి న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ కె రామకృష్ణ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్, ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 22 మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా అందులో కాశిబుగ్గకు చెందిన తుమ్మ సుమన్ (42), కుమ్మరి గూడెం కు చెందిన దేవర మల్లయ్య (38) లకు 3 రోజుల జైలుశిక్ష, కడారి గూడెం కు చెందిన కంజర్ల రాజేష్ (33) 2 రోజుల జైలు శిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలు కు పంపి, మిగత 19 మంది వ్యక్తులకు రూ.33,000 ల జరిమానా విధించారు. మరియు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన ఒక వ్యక్తిని కోర్టులో హాజరు పర్చగా వారికి రూ. 500ల జరిమానా ను విధించినట్లు ట్రాఫిక్ సిఐ కె రామకృష్ణ తెలిపారు.

# అగ్గిచేనుపల్లి బస్సు సర్వీస్ ను పునరుద్ధరించండి




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)వెదురు కుప్పం :** పుత్తూరు నుంచి పెనుమూరు కు మొరవ-అగ్గిచేనుపల్లి గ్రామాల మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసులు గత కొన్ని నెలలుగా నిలిపివేయడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు అదేవిధంగా ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని ప్రజలు వాపోతున్నారు. పుత్తూరు డిపో ఏపీఎస్ఆర్టీసీ కు సంబంధించిన అధికారులు స్పందించి పునరుద్దించాలని కోరుతున్నారు.

# యోగా కార్యక్రమానికి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జాయింట్ కలెక్టర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి:** ఈ నెల 21వ తేదీ జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తారక రామ స్టేడియం నందు ఏర్పాట్లును తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, డిప్యూటీ కమిషనర్ అమ-రయ్య, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్ తో కలిసి పర్యవేక్షిస్తూ .. జూన్ 21వ తేదీన తారకరామా స్టేడియం నందు సుమారు 10 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగిన ఏర్పాటులను పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు.